జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | శుక్రవారం 10 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :177 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: ఏకాదశి సూర్యోదయం: 5:32 , సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 2:01 , చంద్రాస్తమయం: 2:25 . తిథి: బహుళ ఏకాదశి రా. 1:46 వరకు, తదుపరి ద్వాదశి నక్షత్రం: భరణి ఉ. 10:06 వరకు, తదుపరి కృత్తిక యోగం: శూల రా. 2:03 వరకు, తదుపరి గండ కరణం: బవ మ. 2:51 వరకు, తదుపరి బాలవ రా. 1:46 వరకు, తదుపరి కౌలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భూవివాదాలు లేని రాష్ట్రంగా
# తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

- అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశాం
- 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72.70 లక్షల పాస్ పుస్తకాల పంపిణీ
- మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో చంద్రబాబు
- ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండాలి
- ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది.



**అమరావతి**

రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. గత పాలకులు చేసిన పాపాలు ప్రజల పాలిట శాపాలుగా మారాయన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో పర్యటించిన సీఎం రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసినట్టు తెలిపారు. "ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండాలి. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది. తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో, గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో 70 ఏళ్ల నాటి సమస్యలు పరిష్కరించాం. భూముల వివరాలన్నీ మీ సమక్షంలోనే పొందుపరుస్తున్నాం. దళారీ వ్యవస్థకు చోటు లేకుండా గ్రామసభల్లోనే పుస్తకాలిస్తున్నాం. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా చేయాలన్నదే మా లక్ష్యం. 6,887 - మిగతా3లో



## భారతీయ పరిశ్రమలపై చైనా గుత్తాధిపత్యం

- దేశ ప్రయోజనాలను మోదీ తాకట్టు పెట్టారు: ఖర్గే
- భారత్‌లోని కీలక పరిశ్రమలను చైనాకు అప్పగించిన మోదీ
- దేశ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కల్పిస్తున్నారు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర



## గల్లంతైన మత్స్యకారుల కోసం యుద్ధ ప్రాతిపదికన గాలింపు

- పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను వేధించిన వైసీపీ
- రాజకీయ లబ్ధి కోసం మత్స్యకారులను వాడుకోవడం జగన్‌కు తగదు
- వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి**

మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, ఇతర పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. అధికారంలోకి - మిగతా3లో



## పీవోకేలో తీవ్ర ఉద్రిక్తత.. పాకిస్థాన్‌కు 48 గంటల అల్టిమేటం!

- 38 డిమాండ్లు నెరవేర్చకపోతే భారీ నిరసనలని జేఏఏసీ హెచ్చరిక
- కశ్మీరీ శరణార్థుల 12 అసెంబ్లీ సీట్ల రద్దుపై రాజుకున్న వివాదం
- విద్యుత్, పిండి సబ్సిడీ వంటి డిమాండ్లతో నెలలుగా కొనసాగుతున్న ఆందోళనలు
- జులై 27న ఎన్నికల నేపథ్యంలో ముజఫరాబాద్‌కు భారీ మార్చ్‌కు పిలుపు

## ఆస్ట్రేలియాకు మోదీ నిజమైన మిత్రుడు



- ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్
- మెల్‌బోర్న్‌లో భారతీయుల సభలో ప్రశంసలు
- భారత్‌తో బంధం మరింత బలపడిందన్న వ్యాఖ్యలు
- 2023 అహ్మదాబాద్ పర్యటనను గుర్తు చేసిన ఆల్బనీస్
- క్లిష్ట పరిస్థితుల్లో ముందు స్పందించేది భారతీయులేనని కితాబు
- భారతీయుల వల్ల ఆస్ట్రేలియా బలమైన దేశంగా మారిందని వ్యాఖ్య

## కొరియన్ పెట్టుబడిదారులకు నమ్మకమైన రాష్ట్రం
# ఆంధ్రప్రదేశ్

- దక్షిణ కొరియాలో ఐదో రోజు మంత్రి లోకేశ్ పర్యటన
- పలువురితో వరుస సమావేశాలు
- ఏపీలో కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి
- ఏపీలో అమలుచేస్తున్న 3ఎస్ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుంది



**అమరావతి**

మంత్రి లోకేశ్ దక్షిణ కొరియా పర్యటన ఐదో రోజు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఆయన సియోల్‌లో పలువురితో భేటీ అయ్యారు. ఏపీలో ఇంటిగ్రేటెడ్ ఈవీ, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని విస్తరించాలని కోరారు. విశాఖ పోర్టు సమీపంలో సీకేడీ అసెంబ్లింగ్, ఎక్స్‌పోర్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ-కాంపోనెంట్ల తయారీ కేంద్రాన్ని స్థాపించాలని, ఈవీ - మిగతా3లో

## గొప్పగా ఎదగండి, ఎక్కువ విజయాలు సాధించండి

- మెల్‌బోర్న్‌లో ప్రవాస భారతీయులకు ప్రధాని మోదీ పిలుపు
- ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ
- దీర్ఘకాలిక పెట్టుబడులకు భారత్ అత్యుత్తమ గమ్యస్థానమన్న మోదీ
- సద్వినియోగం చేసుకోవాలని ఆస్ట్రేలియా సంస్థలకు పిలుపు
- ఇరుదేశాలు విశ్వసనీయ భాగస్వాములుగా ముందుకు సాగాలన్న ప్రధాని





## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

### రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యం సేకరణ

### పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ వెల్లడించారు. విజయవాడలోని ఓ హోటల్ లో రెండేళ్లలో ధాన్యం సేకరణ ప్రగతి సమీక్ష సమావేశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. - మిగతా3లో

## విద్యుత్ బస్సులు వచ్చినా
# ఆర్టీసీ ప్రైవేట్‌పరం కాదు

- విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు
- ఏపిఎస్ఆర్టీసి ప్రైవేటీకరణ జరుగుతుందన్న ప్రచారం పూర్తిగా నిరాధారం
- సంస్థ ఆస్తులు, డిపోలు, భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయబోవడం లేదు



**అమరావతి**

విద్యుత్ బస్సులు వచ్చినా ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ప్రస్తక్తే లేదని, విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసి ప్రైవేటీకరణ జరుగుతుందన్న ప్రచారం పూర్తిగా నిరాధారమని, సంస్థ ఆస్తులు, డిపోలు, భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయబోవడం లేదన్నారు. ఈ విషయంలో ఉద్యోగ సంఘాలతో సంపూర్ణ సంప్రదింపులు కొనసాగిస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన - మిగతా3లో



## హర్మూజ్‌లో ఉద్రిక్తతలు ఉన్నా భారత్‌కు చమురు కొరత లేదు

- కానీ ఎల్ఎన్జీ, ఎల్‌పీజీపై ముప్పు!
- హర్మూజ్ జలసంధి ఉద్రిక్తతల ప్రభావం భారత్‌పై తక్కువే
- యథాతథంగా భారత్‌కు ముడి చమురు సరఫరా ఉందన్న కెప్లర్
- గ్యాస్ సరఫరాపై మాత్రం టెన్షన్

# భారతీయ పరిశ్రమలపై చైనా గుత్తాధిపత్యం



భారతదేశంలోని అత్యంత కీలకమైన పరిశ్రమలను చైనాకు అప్పగించడం ద్వారా మోదీ సర్కార్ జాతీయ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం ఆరోపించారు. మోదీ ప్రభుత్వం కీలక రంగాలను చైనాకు అప్పగించి, చైనీయులు మరింతగా వృద్ధి చెందడానికి పలు అవకాశాలు కల్పించిందని విమర్శించారు. చైనా ఇప్పటికీ భారత వ్యూహాత్మక పరిశ్రమలను శాసిస్తోందని ఒక మీడియా ఇచ్చిన రిపోర్టును ఆధారంగా చేసుకొని ఖర్గే, మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అయితే కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి కానీ, బీజేపీ నుంచి కానీ స్పందన రాకపోవడం గమనార్హం.

ఆరేళ్ల క్రితం గల్వాన్ లోయలో 20 మంది భారత వీర జవాన్లు ప్రాణత్యాగం చేసిన తర్వాత ప్రధాని మోదీ చైనాకు క్లీన్ చిట్ ఇచ్చారని ఖర్గే ఆరోపించారు. "మన వీరజవాన్లు మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించారు. కానీ మోదీ ప్రభుత్వం భారతదేశ ప్రయోజనాలను చైనాకు తాకట్టు పెట్టింది" అని ఖర్గే ఎక్స్? వేదికగా విమర్శలు గుప్పించారు. దేశ భవిష్యత్తును నిర్దేశించాల్సిన మన ఆర్థిక వ్యవస్థలోని అత్యంక కీలక రంగాలు చైనాపై ఆధారపడడం పెరిగిపోయిందని అన్నారు. గల్వాన్ ఘర్షణ తర్వాత చైనా నుంచి దిగుమతులు 2025-26 నాటికి 101.81 శాతం పెరిగిందని, దీని వల్ల భారత వాణిజ్య లోటు 112.1 బిలియన్ డాలర్లకు చేరిందని ఖర్గే తెలిపారు. "భారతదేశం దిగుమతి చేసుకునే యాంటీబయాకిట్స్?లో 86 శాతం చైనా నుంచే రావడం ఆశ్చర్యకరం. 2024-25లో భారతదేశం దిగుమతి చేసుకున్న ఏపీఐ, బల్క్? డ్రగ్?, డ్రగ్ ఇంటర్మీడియట్లలో దాదాపు 74 శాతం చైనా చేతిలోనే ఉన్నాయి" అని ఖర్గే చెప్పారు. ఇక భారత్? దిగుమతి చేసుకునే విద్యుత్ వాహనాల (ఈవీ) విడిభాగాల్లో 66 శాతం ఇప్పటికీ చైనా నుంచే వస్తున్నాయని అన్నారు. భారత ఈవీలకు శక్తినిచ్చే లిథియం-అయాన్? బ్యాటరీల్లో దాదాపు 75 శాతం దిగుమతి అవుతున్నాయని, వాటిలో అత్యధిక భాగం చైనావేనని ఖర్గే చెప్పారు. అలాగే 2025-26లో భారతదేశం దాదాపు 93 శాతం పర్మనెంట్ మాగ్నెట్?లను చైనా నుంచే దిగుమతి చేసుకుందని ఆయన అన్నారు. సౌరశక్తిపై మోదీ ప్రభుత్వం చేస్తున్న డొల్ల ప్రసంగాలు ఒక వైపు ఉంచితే, ఆత్మనిర్భర్? భారత్ కింద మోదీ ప్రోత్సహిస్తామని చెప్పుకుంటున్న ఓ రంగం పూర్తిగా చైనా వశమైందని అన్నారు. చైనా నుంచి దిగుమతి చేసుకున్న అన్?డిఫ్యూజ్డ్? సిలికాన్? వేఫర్లలో 99 శాతానికి పైగా చైనా సరఫరా చేయడం తీవ్ర దిగ్భ్రాంతికరం. ఇది ఆ రంగాన్ని దాదాపుగా చేక్కించుకోవడమే. ఈ అన్?డిఫ్యూజ్డ్? సిలికాన్ వేఫర్లే మన సోలార్ సెల్స్?కు ఆధారంగా మారాయని ఖర్గే పేర్కొన్నారు.

**జూలా ఫ్రెండ్ కోసం ఎర్రతివాచీ**

"చైనా నేరుగా అరుణాచల్ ప్రదేశ్?, లద్దాఖ్?లలో చైనా భారత భూభాగంలోకి చొరబడుతోందని ఉందని పౌర సమాజం నివేదికలు చెబుతున్నాయి. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం తన 'జూలా ఫ్రెండ్' కోసం ఎర్ర తివాచీ పరిచింది. భారతదేశ ప్రభుత్వ విద్యుత్ ప్రాజెక్టులకు నాలుగు చైనా కంపెనీలు బిడ్లు వేసేందుకు వీలుగా ఆంక్షలు తొలగించింది" అని మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్?కు చైనా సహాయం చేయడం గురించి సాక్ష్యాత్తు డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అంగీకరించారని, అది అధికారికంగా నమోదు కూడా అయ్యిందని ఖర్గే అన్నారు. అయినా సరే గల్వాన్ ఘటన తర్వాత భారత్?లోని అత్యంత కీలకమైన పరిశ్రమలను బీజింగ్? చేజిక్కించుకోవడానికి అనుమతించడం ద్వారా మోదీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను దెబ్బతీసిందని ఆయన అన్నారు. ఇప్పుడు వారు తన రంగు పులుముకున్న లాల్? ఆంఖ్? (నల్లని కంటి) నీడలో చైనీయులు వృద్ధి చెందడానికి మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నారని మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# గొప్పగా ఎదగండి, ఎక్కువ విజయాలు సాధించండి



'గొప్పగా ఎదగండి, ఎక్కువ విజయాలు సాధించండి' అంటూ మెల్‌బోర్న్‌లోని ప్రవాస భారతీయులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఒక లక్ష్యం పూర్తయితే మరో సంకల్పం తీసుకని ముందుకెళ్లాలని తెలిపారు. ప్రపంచంలో వేగవంతమైన ఆర్థిక వ్యవస్థతో భారత్? వేగంగా అడుగులో వేస్తోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఎదుగుతుందని పేర్కొన్నారు. చంద్రయాన్ ద్వారా తొలిసారి చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టామని, అంతరిక్షంలోకి గగన్‌యాన్ పంపేందుకు భారత్ సిద్ధమవుతోందని తెలిపారు. అలాగే, భారత్ సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటుకు సిద్ధమవుతోందని మోదీ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన మెల్?బోర్న్?లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ మేరకు ప్రసంగించారు.

"భారత్‌లో హైడ్రో ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్, సోలార్ మాడ్యూల్స్, విండ్ మిల్స్ కోసం మేము ఒక బలమైన మ్యాన్?ఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌ను తీర్చిదిద్దుతున్నాం. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, 2070 నాటికి 'నెట్ జీరో' ఉద్గారాలను సాధించాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన సాంకేతికత, పెట్టుబడులు, వనరులు ఈ పరివర్తనను మరింత వేగవంతం చేయగలవు. కొన్ని నెలల క్రితమే శాంతియుత ప్రయోజనాల చట్టం ద్వారా భారత్ అణు రంగాన్ని ప్రైవేట్ కంపెనీలకు కూడా భారత్ అందుబాటులోకి తెచ్చింది. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆస్ట్రేలియాలో ఉన్న అపారమైన యురేనియం నిల్వలు భారత్ అణు ఇంధన ప్రయాణంతో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నాయి."

**'భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయి'**

దీర్ఘకాలిక పెట్టుబడులకు భారత్ అత్యుత్తమ గమ్యస్థానమని, భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా వ్యాపారవేత్తలను మోదీ కోరారు. భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇండోనేసియా పర్యటన ముగించుకొని ప్రధాని మోదీ ఆస్ట్రేలియా వెళ్లారు. మెల్‌బోర్న్‌కు చేరుకున్న ప్రధానికి అక్కడి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం పలికారు. ఇరు దేశాల ఉమ్మడి వారసత్వాన్ని చాటిచెప్పేలా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రధాని వీక్షించారు. తర్వాత మెల్‌బోర్న్‌లో జరిగిన ఆసీస్‌లో ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి ఆస్ట్రేలియా-ఇండియా సీఈఓ ఫోరమ్ సదస్సులో పాల్గొన్నారు. విమాన, రవాణా, లాజిస్టిక్స్, ఆర్థిక సేవలు, కీలక ఖనిజాలు, టెక్నాలజీ, ఆహార భద్రత వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను సీఈఓలతో మోదీ చర్చించారు. ఈ సందర్భంగా అల్బనీస్, మోదీ సరదాగా సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం మాట్లాడిన ప్రధాని ద్వైపాక్షిక వాణిజ్యాన్ని కొత్త శిఖరాలకు చేర్చే ప్రతిపాదిత సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందాన్ని త్వరగా ఖరారు చేయాలని అల్బనీస్‌ను కోరారు. భారత్, ఆస్ట్రేలియాలు సహజమైన, విశ్వసనీయ భాగస్వాములుగా ముందుకు సాగడం ఎంతైనా అవసరం ఉందన్నారు.

**'భారత్, ఆస్ట్రేలియా సంబంధాలు బలపడ్డాయి'**

ఇదిలా ఉండగా, గత 12 ఏళ్లలో తాను ఆస్ట్రేలియాలో పర్యటించడం ఇది మూడోసారని మోదీ తెలిపారు. గడిచిన కాలంలో భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు గొప్ప శిఖరాలకు చేరుకున్నాయని, ఇందులో ప్రవాస భారతీయులు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రవాస భారతీయుల దినచర్య వారిని భారతదేశంతో అనుసంధానించి ఉంచుతుందని, అలాగే వారు ఆస్ట్రేలియా అభివృద్ధికి కూడా దోహదపడుతున్నారని కొనియాడారు. "ఈ కార్యక్రమం హౌస్‌ఫుల్ అయింది. ఇది ఒక బ్లాక్‌బస్టర్. దీనికి ముందు, నేను సిడ్నీలో మీ అందరినీ రెండుసార్లు కలిశాను. నేను మెల్?బోర్న్ ప్రజలను కలవడానికి కూడా ఎదురుచూస్తున్నాను. అందుకే ఈసారి మెల్?బోర్న్ ప్రజలతో కలిసి ఫ్లాట్ వైట్ కాఫీ తాగాలని అనుకున్నాను. ఇక్కడ మీ అందరినీ చూసి నాకు గర్వంగా ఉంది. ఆస్ట్రేలియా అభివృద్ధికి పూర్తి శక్తితో తోడ్పడుతున్నారు. మనం భారతీయులం, పాలలో కరిగే చక్కెరలాంటి వాళ్లం. అది పాలను మరింత మధురంగా ??చేస్తుంది. మన ప్రేమ సారాన్ని ప్రపంచంలోకి నిరంతరం పంచుతూనే ఉంటాం. ఇంట్లో పాలు ఆస్ట్రేలియన్ కావచ్చు, కానీ తయారుచేసే టీ మాత్రం భారతీయమైనది. పప్పులు, కూరగాయలు ఆస్ట్రేలి యన్వే అయినప్పటికీ వాటికి అసలైన భారతీయ మసాలాలతో తాలింపు వేస్తాం" అని మోదీ పేర్కొన్నారు.

మెల్‌బోర్న్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో భారతీయ స్ఫూర్తితో నిండిన అనేక ప్రదేశాలు, మార్కెట్లు ఉన్నాయని, కొందరు వాటిని 'లిటిల్ ఇండియా' అని పిలిస్తే, మరికొందరు 'మినీ ఇండియా' అని పిలుస్తారని మోదీ పేర్కొన్నారు. పేరు ఏదైనప్పటికీ, అవి భారతీయ సంస్కృతిలో పూర్తిగా అనుసంధానమై ఉంటాయని, అక్కడ అమ్మకాలు నిరంతరం జరుగుతూ ఉంటాయని చెప్పారు. అంతేకాదు, ఈ అమ్మకాల కొనుగోలు చేయడంలో ప్రజలు ఆసక్తి కనబరుస్తారని తెలిపారు. ఒకవేళ షాపింగ్ చేయాలనే మూడ్ లేకపోయినా, చివరికి ఏదో ఒకటి కొనేస్తారని చెప్పారు.

# హర్మ్యూజ్‌లో ఉద్రిక్తతలు ఉన్నా భారత్‌కు చమురు కొరత లేదు



పశ్చిమాసియాలోని హర్మజ్ జలసంధి వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లను ఆందోళనకు గురిచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇలా ఉన్నా భారత్‌కు ముడి చమురు సరఫరాపై తక్షణ ప్రభావం ఉండే అవకాశం తక్కువగా ఉందని అంతర్జాతీయ ఇంధన మార్కెట్ విశ్లేషణ సంస్థ కెప్లర్ వెల్లడించింది. అయితే ఈ పరిస్థితులు ఎక్కువ కాలం కొనసాగితే మాత్రం ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ సరఫరాలు, రవాణా వ్యయాలు, బీమా ఖర్చులపై ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణపై తాజాగా చేసిన వ్యాఖ్యల అనంతరం పశ్చిమాసియాలో ఘర్షణలు చెలరేగాయి. దీంతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే ఇంధన రవాణా మార్గమైన హర్మజ్ జలసంధి భద్రతపై ఆందోళనలు పెరిగాయి. అయినప్పటికీ భారత్ గత కొన్నేళ్లుగా ముడి చమురు కొనుగోలు వనరుల్ని విస్తరించుకున్న క్రమంలో ప్రస్తుతం సరఫరాపై పెద్దగా ప్రభావం లేదని కెప్లర్ విశ్లేషకుడు సుమిత్ రిటోలియా తెలిపారు. భారత క్రూడాయిల్ దిగుమతులకు ఎలాంటి ఆటంకం లేదని, దేశీయ రిఫైనరీలకు చమురు సరఫరా యథాతథంగానే కొనసాగుతోందని అన్నారు.

**సగానికిపైగా క్రూడ్ రష్యా నుంచే**

సుమిత్ రిటోలియా వివరాల ప్రకారం- రష్యా ఇప్పటికీ భారత్‌కు అతిపెద్ద ముడి చమురు సరఫరాదారుగా ఉంది. ఇదే సమయంలో సౌదీ అరేబియా, యూఏఈ నుంచి ప్రత్యామ్నాయ మౌలిక వసతుల ద్వారా చమురు సరఫరా కొనసాగుతోంది. ఇంకా పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల నుంచి కూడా దిగుమతులు పెరగడంతో భారత్ గతంలో మాదిరిగా ఒకే ప్రాంతంపై ఆధారపడే పరిస్థితి తగ్గింది. దీంతో సరఫరా వ్యవస్థ మరింత బలపడిందని ఆయన చెప్పారు. ఈ వ్యూహం ఫలితంగానే 2026 జూన్ నెలలో భారత్ రికార్డు స్థాయిలో రోజుకు సగటున 4.93 మిలియన్ బ్యారెళ్ల చొప్పున క్రూడాయిల్ దిగుమతి చేసుకుంది. దీంట్లో సుమారు 2.7 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు రష్యా నుంచే వచ్చింది. అంటే మొత్తం క్రూడ్ దిగుమతుల్లో దాదాపు సగానికిపైగా రష్యా వాటానే ఉండటం వల్ల, రష్యా భారత్‌కు ప్రధాన ఆయిల్ సరఫరాదారుగా తన స్థానాన్ని మరింత బలపర్చుకుంది.

హర్మజ్ జలసంధి మీదుగా చమురు నౌకల రాకపోకలు ప్రస్తుతం కొనసాగుతున్నప్పటికీ, ఉద్రిక్తతలు కొనసాగితే మాత్రం భారత్‌పై ప్రభావం పడుతుందని కెప్లర్ అంచనా వేస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే షిప్పింగ్ ఛార్జీలు, ఇన్సూరెన్స్ ప్రీమియాలు పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేసింది. మరోవైపు అమెరికా ఆంక్షలు, వాణిజ్యపరమైన అనిశ్చితి కారణంగా సమీప భవిష్యత్తులో ఇరాన్ చమురు-భారత దిగుమతుల్లో కీలక పాత్ర పోషించే అవకాశాలు కనిపించడం లేదని పేర్కొంది. కెప్లర్ విశ్లేషణ ప్రకారం ప్రస్తుతం అసలు ఆందోళన ముడి చమురుపై కాకుండా రాచీ+, ఝా+ పైనే ఉంది. ఈ ఇంధనాలకు తక్షణ ప్రత్యామ్నాయాలు తక్కువగా ఉండటంతో గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగితే సరఫరా తగ్గడం, రవాణా వ్యయాలు పెరగడం తద్వారా ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని హెచ్చరిక చేసింది.

**పెట్రోల్ ధర తగ్గించాలి- కేజ్రీవాల్ డిమాండ్**

ఇదిలా ఉండగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో పెట్రోల్ ధరల్ని తగ్గించడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధరను రూ. 102 నుంచి రూ. 82 కు తగ్గించాలని, అదే విధంగా డీజిల్ ధరల్ని కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది మే నుంచి ఇవే ధరలు ఉన్నాయని, చమురు కంపెనీలు అక్రమ లాభాల్ని ఆర్జించకూడదని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గితే ద్రవ్యోల్బణం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ఇంకా గతంలోనూ అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పలు మార్లు భారీగా తగ్గినా ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించలేదని కేజ్రీవాల్ మండిపడ్డారు. ఆ లాభాల్ని ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.

## పీవోకేలో తీవ్ర ఉద్రిక్తత..

## పాకిస్థాన్‌కు 48 గంటల అల్టిమేటం!



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. జమ్ము కశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) తమ 38 డిమాండ్లను నెరవేర్చాలంటూ ఇస్లామాబాద్ ప్రభుత్వానికి 48 గంటల గడువు విధిస్తూ అల్టిమేటం జారీ చేసింది. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే తీవ్రస్థాయిలో తుది దశ పోరాటం చేపడతామని హెచ్చరించింది. ఈ నెల 27న పీఓకేలో ప్రాంతీయ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్థాన్‌లో స్థిరపడిన కశ్మీరీ శరణార్థులకు కేటాయించిన 12 అసెంబ్లీ స్థానాలను రద్దు చేయాలనే నిర్ణయం తాజా ఆందోళనలకు ప్రధాన కారణమైంది. ఈ నిర్ణయం ద్వారా పాక్ కేంద్ర ప్రభుత్వం స్థానిక రాజకీయాల్లో అనవసరంగా జోక్యం చేసుకుంటోందని జేఏఏసీ ఆరోపిస్తోంది. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న తరుణంలో, ముజఫరాబాద్‌కు భారీ నిరసన ర్యాలీ నిర్వహించాలని కమిటీ పిలుపునిచ్చింది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పౌర సమాజం, వాణిజ్య, విద్యార్థి సంఘాలతో 2023లో ఏర్పాటైన జేఏఏసీ, పెరిగిన ధరలు, విద్యుత్ ఛార్జీలు, గోధుమ పిండిపై సబ్సిడీ వంటి డిమాండ్లతో ఈ ఏడాది మే నెలలో చేపట్టిన భారీ నిరసనలతో వెలుగులోకి వచ్చింది. మంగ్లా డ్యామ్ వంటి ప్రాజెక్టుల ద్వారా స్థానికంగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌పై తమకే హక్కులు కల్పించాలని, అలాగే రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులకు కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను రద్దు చేయాలని కమిటీ డిమాండ్ చేస్తోంది. గత కొన్ని వారాలుగా పీఓకేలో బంద్‌లు, ధర్నాలతో నిరసనలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం నిరసనకారులపై ఉక్కుపాదం మోపుతూ పలువురిని అరెస్ట్ చేసిందని జేఏఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ఆహారం, మందుల కొరత ఏర్పడిందని, తక్షణమే మానవతా సాయం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. పాకిస్థాన్ ఈ ప్రాంతాన్ని 'ఆజాద్ కశ్మీర్' అని పిలుస్తున్నప్పటికీ, ఇక్కడి సహజ వనరులను వాడుకుంటూ తమను ఆర్థికంగా అణచివేస్తోందని స్థానికులు సుదీర్ఘ కాలంగా ఆరోపిస్తున్నారు. కాగా, జమ్ముకశ్మీర్ మొత్తం తమ అంతర్భాగమేనని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసిన విషయం విదితమే.

## ఆస్ట్రేలియాకు మోదీ నిజమైన మిత్రుడు



ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మరోసారి ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీ ఆస్ట్రేలియాకు నిజమైన మిత్రుడని, తనకు ఎంతో ఆప్తుడని అన్నారు. మెల్‌బోర్న్‌లో జరిగిన 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో భారతీయులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భారతీయులు హాజరయ్యారు. ఎన్నో చారిత్రక కార్యక్రమాలకు ఈ స్టేడియం వేదికగా నిలిచిందని, కానీ భారతీయుల ఈ సమావేశం అత్యంత ప్రత్యేకమైందని అల్బనీస్ అన్నారు. ఈ సభలో కనిపిస్తున్న ఉత్సాహమే భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న బలమైన బంధానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధానిగా తాను రెండుసార్లు భారత్‌లో పర్యటించే అవకాశం దక్కిందని అల్బనీస్ గుర్తు చేసుకున్నారు. భారతదేశ అందాలు, ప్రజల ఆతిథ్యం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. 2023లో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మోదీతో కలిసి రథంలో ప్రయాణించిన అనుభవాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు. అప్పట్లో గుజరాత్‌లో చూసిన ఆప్యాయత, ఇప్పుడు ఈ సభలోనూ కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. భారత సంతతి ప్రజలు ఆస్ట్రేలియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అల్బనీస్ కొనియాడారు. ఆరోగ్యం, ఐటీ వంటి రంగాల్లో తమ సేవలు అందిస్తున్నారని చెప్పారు. చిన్న వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటంతో పాటు విద్యా రంగాన్ని కూడా బలోపేతం చేస్తున్నారని తెలిపారు. క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ముందుగా స్పందించి సాయం చేసేది భారతీయులేనని వెల్లడించారు. భారతీయుల వల్ల ఆస్ట్రేలియా మరింత బలమైన, వైవిధ్యభరితమైన దేశంగా మారిందని అల్బనీస్ అన్నారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య బంధాన్ని మరింత బలపరిచే సజీవ వారధి భారత సంతతి ప్రజలేనని కొనియాడారు.

## మూలికతో క్యాన్సర్‌కు చెక్

## జంతువులపై ప్రయోగాలు సక్సెస్

ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధిని నయం చేసే సామర్థ్యం గంధమార్దన్? కొండల్లో లభించే ఒక అరుదైన మూలికకు ఉందని పరిశోధకులు గుర్తించారు. జంతువులపై నిర్వహించిన ప్రయోగాలు ఆశాజనక ఫలితాలు ఇస్తున్నాయని, త్వరలోనే మనుషులపై కూడా ప్రయోగాలు చేయడానికి సిద్ధమవుతున్నాయని వారు చెబుతున్నారు. సంబల్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన బయోటెక్నాలజీ, బయో ఇన్ఫర్మేటిక్స్? విభాగం దీనిపై పరిశోధనలు చేస్తోంది. గత 35 రోజులుగా జంతువులపై చేస్తున్న ప్రయోగాలు అత్యంత ఆశాజనకమైన ఫలితాలు ఇస్తున్నాయి. మరో 90 రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఇవి కనుక విజయవంతమైతే, దేశంలోని సీసీఆర్ఏఎస్ గుర్తింపు పొందిన ఆసుపత్రితో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకొని, ఈ ఔషధాన్ని మనుష్యులపై ప్రయోగించడానికి చర్యలు చేపడతారు. ఆ ప్రక్రియ మరో 9 నెలలపాటు కొనసాగుతుందని అధికారిక వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న క్యాన్సర్ చికిత్సలు చాలా ఖరీదైనవి. ఇవి సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. అందుకే సంబల్‌పూర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు గత ఐదేళ్లుగా గంధమార్దన్? కొండల్లో లభించే కొన్ని విశిష్ట ఔషధ మొక్కలపై విస్తృతంగా అధ్యయనం చేశారు. చివరికి ఐదు ప్రధానమైన మూలికలను గుర్తించారు. బార్గఢ్ జిల్లా గంధమార్దన్ కొండల్లో నివసిస్తూ, సంప్రదాయ ఆయుర్వేద పద్ధతులు ఉపయోగించే కొందరు నాటు వైద్యుల సహాయంతో, సంబల్?పూర్? యూనివర్సిటీ బృందం పరిశోధనలు ప్రారంభించింది. నాటు వైద్యులు ఇచ్చిన సమాచారంతో ముందుగా 50 ఔషధ మొక్కలను గుర్తించారు. వాటిలో 5 ఔషధ మొక్కలకు క్యాన్సర్‌తో పోరాడే గుణాలు ఉన్నట్లు శాస్త్రీయంగా నిర్ధరించుకున్నారు. మొదటిగా ఎలుకలపై ఈ మూలికలు వాడి పరిశోధనలు ప్రారంభించామని సంబల్‌పూర్ వర్సిటీ బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మేటిక్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ నాయక్ తెలిపారు. ఇప్పటి వరకు చేసిన పరిశోధనల్లో చాలా ఆశాజనకమైన ఫలితాలు వచ్చాయని ఆయన చెప్పారు.

# కొరియన్ పెట్టుబడిదారులకు నమ్మకమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

-మొదటిపేజీ తరువాయి

పవర్‌ట్రెయిన్ టెస్టింగ్ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కియా ప్రతినిధులు ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని లోకేశ్?కు తెలిపారు. అనంతరం లోకేశ్, దక్షిణకొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్-హే సిసిలియా చుంగ్‌తో సమావేశమయ్యారు. ఏపీలో అమలుచేస్తున్న 3ఎస్ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుందని లోకేశ్ తెలిపారు. భారత్?లో ఆంధ్రప్రదేశ్?ను అత్యంత స్థిరమైన, నమ్మకమైన కేంద్రంగా చేసుకునేలా పరిశ్రమదారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

ఏపీలో అందించే పన్నురాయితీలు, తక్కువధరకే భూమి, సబ్సిడీలు పరిశ్రమదారులకు మద్దతుగా నిలుస్తాయని లోకేశ్ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో తూర్పుతీరంలో సురక్షితమైన, నమ్మకమైన, స్నేహపూర్వక ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని చెప్పారు. దీనివల్ల ప్రపంచ సప్లై చైన్ నష్టాలను కూడా తగ్గించడానికి ఆస్కారం ఏర్పడుతుందని తెలిపారు. 'కేవలం భారీ పరిశ్రమలే కాకుండా గ్రీన్ ఎనర్జీ, వినియోగ వస్తువులు, మోడరన్ రిటైల్, టూరిజం, అడ్వాన్స్ డ్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కొరియన్ పెట్టుబడులకు ఏపీ స్వాగతం పలుకుతోంది. ఫ్యాక్టరీల ప్రారంభానికి ముందే కొరియన్ వర్క్ స్టాండర్డ్స్, లాంగ్వేజ్, కల్చర్?పై స్థానిక యువతను సిద్ధం చేసేందుకు దక్షిణ కొరియాతో కలిసి సంయుక్త శిక్షణా అకాడమీలను ఏర్పాటు చేసేందుకు ఏపీ విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖలు సంసిద్ధంగా ఉంది. ఆంధ్రప్రదేశ్?లో కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలి' అని లోకేశ్ ?యుయ్-హే సిసిలియా చుంగ్‌ను కోరారు. 'భారతదేశంలో ఏపీకి సొంతమైన రెండో అతి పొడవైన తీరప్రాంతం, ప్రధానమైన డీప్ వాటర్ పోర్ట్స్ (విశాఖపట్నం, కృష్ణపట్నం, కొత్తగా రాబోయే 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు) వల్ల తక్కువ ఖర్చుతో ఎగుమతులకు లాంచ్ ప్యాడ్ అయ్యే అవకాశముంది. కొరియా వ్యాపారాలకు భారతీయ మార్కెట్?లో ప్రవేశం కల్పించి, తద్వారా మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, ఐరోపా దేశాలకు విస్తరించేందుకు వీలు కల్పిస్తుంది. భారత్-కొరియా వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుబంధంగా ప్రత్యేకమైన ఆంధ్రప్రదేశ్-కొరియా ఇన్వెస్ట్?మెంట్ డెస్క్, ఇరు ప్రాంతాల నడుమ వార్షిక ఆర్థిక భాగస్వామ్య చర్చలకు చొరవ చూపండి. శాశ్వత



వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి, విశాఖపట్నం -- బుసాన్/ఇంచియాన్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఏపీలోని యూనివర్సిటీల్లో కొరియన్ లాంగ్వేజ్ సెంటర్లు, డైరెక్ట్ ఎయిర్ కనెక్టివిటీకి చొరవ చూపాలని' లోకేశ్ యుయ్-హే సిసిలియా చుంగ్‌ను విజ్ఞప్తి చేశారు.

ఆ తర్వాత లోకేశ్, సెమీకండక్టర్స్, ఓఎల్ఈడీ, పెరోవ్‌స్కైట్ డిపాజిషన్ పరికరాల తయారీలో పేరెన్నికగన్న సునిక్ సిస్టమ్ కో లిమిటెడ్ (దక్షిణ కొరియా) సీఈఓ ఎస్.డబ్ల్యూ. చుంగ్, సంస్థ ఉన్నతస్థాయి బృందంతో భేటీ అయ్యారు. ఏపీలోని శ్రీసిటీలో సునిక్ సిస్టమ్స్ డిస్‌ప్లే పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాల్సిందిగా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో యూనిట్ ఏర్పాటుకు ముందుకొస్తే జాయింట్ వెంచర్ కోసం సహకారం అందిస్తామని చెప్పారు.

ఇండియా సెమీ కండక్టర్ మిషన్ 2.0తోపాటు ఏపీ సెమీ కండక్టర్, డిస్?ప్లే ఫ్యాబ్ పాలసీ కింద ప్రోత్సాహకాలు అందిస్తామని లోకేశ్ వివరించారు. సెమీకాన్ టెక్?పై నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడానికి, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయాలని కోరారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్?లో తమ సంస్థ ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించడం లేదని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని సునిక్ సిస్టమ్స్ సీఈవో ఎస్.డబ్ల్యు. చుంగ్ అన్నారు. అనంతరం లోకేశ్, ఆ దేశ అంతర్జాతీయ వాణిజ్య, పెట్టుబడుల ఉపమంత్రి కామ్చాన్ కాంగ్‌తో సమావేశమయ్యారు. ఏపీని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దడమే కాకుండా, 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యానికి మద్దతుగా ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, నౌకా నిర్మాణ రంగాల్లో కొరియా నైపుణ్య సహకారాన్ని అందించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర యువతను ఫ్యూచర్ స్కిల్ వర్క్ ఫోర్స్‌గా మార్చేందుకు ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ రంగాల్లో కొరియా పరిశోధనా సంస్థలతో ఉమ్మడి భాగస్వామ్యాన్ని ఆయన కోరారు. కొరియన్ కంపెనీల కోసం ఏపీలో ప్రత్యేకంగా కొరియా పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ల్యాండ్ బ్యాంక్ ద్వారా భూమిని అందిస్తామని, పూర్తిస్థాయి సౌకర్యాల కోసం ఒక ప్రత్యేక కొరియా-డెస్క్ ఏర్పాటు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రాబోయే భారీ 10 గిగా వాట్ల సామర్థ్యం గల డేటా-సెంటర్ ప్రాజెక్టుల రూపకల్పనలో రిపబ్లిక్ ఆఫ్ కొరియా ప్రభుత్వంతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఆకాంక్షించారు. ఏపీలో కొత్తగా రాబోతున్న 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, కొత్త విమానాశ్రయాల నిర్మాణంలో భాగస్వాములు కావాలని శాంసంగ్, హన్వా ఓషన్ వంటి కొరియన్ దిగ్గజ సంస్థలను ఆహ్వానించారు. రాష్ట్రంలో అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్ల గత రెండేళ్లలోనే గూగుల్, ఎల్జీ వంటి దిగ్గజాల నుండి 240 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించామని లోకేశ్? స్పష్టంచేశారు. గ్రీన్?ఎనర్జీ రంగంలో 2030 నాటికి 160 గిగా వాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇందులో ఎస్‌కే ఎనర్జీ, ఎల్జీ ఎనర్జీ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. దక్షిణప్రాంతం, ఆగ్నేయాసియాలోనే ఏపీని ప్రధాన లాజిస్టిక్స్, జలరవాణా కేంద్రంగా మార్చడమే తమ ధ్యేయమని లోకేశ్, ఉపమంత్రి కామ్చాన్ కాంగ్?కు వివరించారు. అంతిమంగా, మౌలిక సదుపాయాలు మరియు సుస్థిరాభివృద్ధిలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన దక్షిణ కొరియా వ్యూహాత్మక సహకారంతో స్వర్ణాంధ్ర -- 2047 దార్శనికతను విజయవంతంగా చేరుకుంటామని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

# విద్యుత్ బస్సులు వచ్చినా ఆర్టీసీ ప్రైవేట్‌పరం కాదు

-మొదటిపేజీ తరువాయి

విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. ఉద్యోగులు, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా వాస్తవాలను మాత్రమే విశ్వసించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంపై కొన్ని వర్గాలు, ఉద్యోగ సంఘాలు వ్యక్తం చేస్తున్న సందేహాలు, మీడియాలో వస్తున్న పలు కథనాల నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించడం, పర్యావరణ హితంగా తీర్చిదిద్దడం, ప్రయాణికులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎస్ఆర్టీసీని ప్రైవేటీకరిస్తోందని, డిపోలు లేదా సంస్థకు చెందిన ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసీకి చెందిన అన్ని భూములు, డిపోలు, భవనాలు, ఇతర స్థిరాస్తులు యథావిధిగా ఏపిఎస్ఆర్టీసీ యాజమాన్యంలోనే కొనసాగుతాయని తెలిపారు. విద్యుత్ బస్సులను సరఫరా చేసే సంస్థలకు కేవలం ఒప్పంద కాలంలో సేవల నిర్వహణకు అవసరమైన మేరకు మాత్రమే సంస్థ ప్రాంగణాలను వినియోగించుకునే అనుమతి



ఇస్తున్నామని, ఎలాంటి లీజు, యాజమాన్య బదిలీ లేదా ఆస్తుల బదిలీ జరగదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏపిఎస్ఆర్టీసీలో సుమారు 26 శాతం డీజిల్ బస్సులు హైర్ విధానంలో నడుస్తుండగా, మిగిలిన 74 శాతం బస్సులు సంస్థకు చెందినవేనని తెలిపారు. ఇదే విధానంలో విద్యుత్ బస్సులను కూడా హైర్ ప్రాతిపదికన నడపడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలో 750 విద్యుత్ బస్సులను 11 పట్టణాల్లో ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రంహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

# వైసీపీలో రావణ మంటలు

**తిరుపతి, గుంటూరు :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విభేదాల పర్వం తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఆ పార్టీలో ఆలోచించి నాయకులు వర్సెస్ దూకుడు కలిగిన నాయకులు అన్నట్టు పరిస్థితి మారింది. ఏపీలో జోసెఫ్ రావణ్ అరెస్ట్ ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఆయనకు వైసిపి మద్దతుగా నిలిచింది. న్యాయ పోరాటానికి సహాయం అందించింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు అయితే చేస్తే తప్పు ఏంటి అని ప్రశ్నించారు. మేము ఉన్నది అందుకే కదా అన్నట్టు మాట్లాడారు.. అయితే తాజాగా మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందుకు విరుద్ధంగా ప్రకటన చేశారు. జోసెఫ్ రావణ్ కు తమ పార్టీతో అసలు సంబంధం లేదని తేల్చేశారు. అంతర్గతంగా వైసీపీలో పార్టీకి డ్యామేజ్ జరుగుతుందన్న కోణంలోనే పెద్దిరెడ్డి ప్రకటన అని తెలుస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు కూటమి ప్రభుత్వంపై యూట్యూబ్ వేదికగా నిత్య విమర్శలు చేస్తూ వస్తున్నారు జోసెఫ్ రావణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లైన్లో పనిచేస్తున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. తాజాగా ఆయన అరెస్టుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించిన తీరుతో కూడా ఈ అనుమానాలు బలపడ్డాయి. హిందూ దేవుళ్ళతో పాటు దేవతలపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. అవి తీవ్ర ప్రతికూలత చూపాయి. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. రావణ్ అనే వ్యక్తి తమ పార్టీకి చెందిన వాడు కాదని.. తాము అతడిని ఎక్కడినుంచో తీసుకువచ్చి.. కూటమి ప్రభుత్వంపై మాట్లాడించలేదని డిఫెన్స్ మోడ్ లోకి వెళ్లారు. సదరు వ్యక్తి కేవలం పవన్ కళ్యాణ్ ను.. ఆయన విధానాలను మాత్రమే ప్రశ్నించాడని.. దానికి తమకు ముడి పెట్టడం సరికాదని చెప్పుకొచ్చారు. అయితే నిన్నటి వరకు తమ అనుకూల సోషల్ మీడియా నెట్వర్క్ లో.. రావణ్ వీడియోలను విపరీతంగా షేర్ చేస్తూ.. ఓ రేంజ్ లో ఓనర్ షిప్ తీసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు ఒక్కసారిగా ప్లేట్ ఫిరాయించడంతో అసలు సీన్ అర్థం అవుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూటర్న్ తీసుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఆయన పాత వీడియోలు వెలుగులోకి వచ్చాయి.



రావణ్ గతంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పై అత్యంత ఘోరమైన, వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఏకంగా దేశ సార్వభౌమత్వాన్ని, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడిన వీడియోలు వైరల్ అయ్యాయి. అటువంటి వ్యక్తిని నెత్తిన పెట్టుకుంటే బిజెపికి కోపం వస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భయపడుతోంది. అందుకే దానిని వదిలించుకునే పనిలో పడింది. జోసెఫ్ రావణ్ కు మద్దతు తెలిపితే తప్పు ఏంటి అని అంబటి రాంబాబు ప్రశ్నించగా.. ఇప్పుడు అసలు తమకు ఆయనతో సంబంధం లేదని తేల్చేశారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. దీనిపై పార్టీలో చర్చ నడుస్తోంది. దూకుడు గల నేతలను నియంత్రించకపోతే పార్టీకి నష్టమన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. మరి జగన్ మోహన్ రెడ్డి ఎలా స్పందిస్తారో చూడాలి. మరోవైపు తాజాగా జోసెఫ్ రావణ్ కు చెందిన సెల్ఫోన్లో అశ్లీల వీడియోలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈనెల ఒకటి నాయన అరెస్ట్ అయ్యారు. ఆ సమయంలో ఫోన్ చేస్తాను విశ్లేషించిన పోలీసులు అందులో కీలక సమాచారం ఉన్నట్లు తెలుసుకున్నారు. అయితే అప్పటికే రావని తెలివిగా తన ఫోన్లోని వీడియోలను డిలీట్ చేసినట్లు తెలుస్తోంది. అలా డిలీట్ చేసిన డేటా కోసం ఫోన్ ను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. ఆ ల్యాబ్ నుంచి వచ్చిన నివేదిక షాకింగ్ అనిపిస్తోంది. అమాయక యువతులను టార్గెట్ గా చేసుకుని వారితో అసభ్యకరంగా ప్రవర్తించడం.. ఏకాంతంగా ఉన్న సమయంలో ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్మెయిల్ చేసినట్లు సమాచారం. ఈ కేసులో ఇప్పుడు మరో కోణం దొరికింది పోలీసులకు. రావణ్ బారిన పడిన బాధితులు ఎంతమంది ఉన్నారన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేశారు. డేటా ఆధారంగా పదిమంది బాధితులను గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో మరింత కఠినమైన కేసులు జోసెఫ్ రావణ్ పై మోపే అవకాశం ఉంది.ఇప్పటికే కఠినమైన చట్టం కింద కేసు నమోదు చేశారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసేలా, సాయుధ తిరుగుబాటును ప్రోత్సహించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదుతో రావణ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. దేశ సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతకు భంగం కలిగిస్తూ దేశద్రోహానికి పాల్పడ్డారంటూ పలు సెక్షన్ల కింద, చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం ( ఉపా ) సెక్షన్ల కింద అభియోగాలు మోస్తారు. కోర్టులో హాజరు పరచగా ఈనెల 18 వరకు రిమాండ్ విధించారు. అయితే ఇప్పుడు కొత్తగా అమాయక యువతులను టార్గెట్ చేసి.. అశ్లీలంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై అదనపు సెక్షన్లు నమోదు చేసే ఛాన్స్ కనిపిస్తోంది.

## భూవివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

గ్రామాల్లో సర్వే చేశాం, 29,04,000 పాస్ పుస్తకాలిచ్చాం. క్యూఆర్ కోడ్‌లో రికార్డులన్నీ స్పష్టంగా ఉంటాయి. డోన్‌లో ఎన్నో ఏళ్లుగా వక్ఫ్‌భూములు సాగు చేసుకుంటున్న 784 మంది రైతుల సమస్య పరిష్కరించాం. రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దు. కుల, మతాలను విభజించడానికి వీల్లేదు. రావణ్ అనే వ్యక్తి పురాణాలను దూషించాడు. రాముడు, సీతపై నీచంగా మాట్లాడాడు. తీవ్రవాదాన్ని, పాకిస్థాన్‌ను సమర్థించాడు. ఇలాంటి వాళ్లకు గొడ్డలిపార్టీ ఆర్థికసాయం చేసింది. రాష్ట్రంలో వింత ప్రవర్తన కలిగిన కొందరు వ్యక్తులున్నారు. ఆస్తి కోసం తల్లిని హింసిస్తున్నారు. ఓట్ల కోసం చనిపోయిన తండ్రికి పూజలు చేస్తున్నారు. తల్లిని గౌరవించలేని వ్యక్తి మనకు అవసరమా? తల్లులంటే గౌరవం ఉండాలనే, తల్లికి వందనం తీసుకొచ్చా.

గొడ్డలి పార్టీ విసుగు, విరామం లేకుండా కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. కులం, మతం, ప్రాంతాల వారీగా ముక్కలు చేసే కుట్రకు పాల్పడుతోంది. రాయలసీమలో ముఠాలు లేకుండా చేసింది టీడీపీనే. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణగా ఉండాలి. ఆడబిడ్డలు స్వేచ్ఛగా తిరగాలి. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, మనోభావాలు దెబ్బతీయడం మంచిదికాదు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరిరోజు అని మళ్లీ హెచ్చరిస్తున్నా" అని చంద్రబాబు అన్నారు.

### రావణ్‌ను గొడ్డలి పార్టీ వెనకేసుకొస్తోంది

దేవుళ్లను అవమానించిన యూట్యూబర్ రావణ్‌ను గొడ్డలి పార్టీ వెనకేసుకొస్తోందని చంద్రబాబు ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తులు హేరామ్ అనడం ఆశ్చర్యంగా ఉందన్న చంద్రబాబు ఇలాంటి వింతలు జరుగుతాయని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానంలో ఎప్పుడో రాశారని జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

"అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశాం. భూవివాదాల పరిష్కారానికి దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నాం. భద్రతా ఫీచర్లు పెట్టి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72.70 లక్షల పాస్ పుస్తకాల పంపిణీ. భూవివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. రాయలసీమ హార్టీ కల్చర్ హబ్‌గా మారుతుంది. ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్‌లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా జలధార కార్యక్రమం ప్రారంభించాం."

### ఇంటగెలిచి రచ్చగెలవాలి

మరోవైపు ఇంటగెలిచి రచ్చగెలవాలని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికికి ముఖ్యమంత్రి చంద్రబాబు హితబోధ చేశారు. రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను సీఎం పంపిణీ చేసిన అనంతరం నియోజకవర్గంలో శాఖల వారీగా అధికారులకు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చారు. బాగా పనిచేసిన వారిని అభినందించారు. తక్కువ పనితీరు చూపినవారిని మెరుగుపరుచుకోవాలని హితవు పలికారు. లేదంటే తానే నేర్పుతానని చురకలు వేశారు. అధికారులతో పనులు చేయించాలని, మెతకగా ఉంటే సరిపోదని ఈ సందర్భంగా జనార్దన్‌రెడ్డికి సీఎం సూచించారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలోనే 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని మంత్రి వెల్లడించారు. రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులను 24 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేయడం చారిత్రక విజయమన్నారు. ఈ ఖరీఫ్ నుంచి రైతు సేవా కేంద్రాల్లోనే గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచడం, రవాణా ఖర్చులను 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి కొత్త సంస్కరణలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తేమ కొలతల్లో ఎలాంటి సందేహాలకు తావులేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఒకే కంపెనీ, ఒకే మోడల్ మాయిశ్చర్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 90 శాతం పని పూర్తైందని, ఖరీఫ్ నాటికి 100 శాతం పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వరి ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను ముందుగానే అప్రమత్తం చేసి, వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు, రైతు సంఘాలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఆచార్య ఎన్జీ రంగా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ సత్యన్నారాయణ మాట్లాడుతూ... వేసే పంట రకాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అదేవిధంగా ఇప్పుడు పండిస్తున్న వరి ధాన్యాలు మేలు రకానికి చెందడంతోపాటు అధిక దిగుబడిని ఇచ్చేవిగా ఉన్నాయన్నారు. కష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో ఎల్ నినో ప్రభావం ఉండకపోవచ్చని, వేరే ప్రాంతాల్లో దీని ప్రభావం ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. కన్నబాబు, సివిల్ సప్లైస్ కమిషనర్ ఢిల్లీ రావు, ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ (రీజినల్ ఆఫీస్ ఏపీ) విజయ్ కుమార్ యాదవ్, డైరెక్టర్ ఆఫ్ సివిల్ సప్లైస్ నుపూరు అజయ్ కుమార్, కృష్ణా జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్, వెస్ట్ గోదావరి జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నెల్లూరు జాయింట్ కలెక్టర్ ఎమ్. వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన మత్స్యకారుల కోసం యుద్ధ ప్రాతిపదికన గాలింపు



-మొదటిపేజీ తరువాయి

వచ్చిన తర్వాత ఆ పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లించి బాధిత కుటుంబాలకు న్యాయం చేసిందని తెలిపారు. అలాంటి పరిస్థితులు సష్టించిన జగన్ ఇప్పుడు మత్స్యకారుల గురించి మాట్లాడటం, తన సొంత పత్రికలో తప్పుడు రాతలు రాయించడం విడ్డూరంగా ఉందని, విమర్శలు చేసే ముందు తన ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. మత్స్యకారుల సంక్షేమం పేరుతో ప్రచారం చేసుకున్న మాజీ సియం జగన్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న 63 ఎక్స్‌గ్రేషియా క్లెయిమ్‌లకు సంబంధించిన రూ.3.15 కోట్లను 2024 జూలై 8న విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేశామని చెప్పారు. అలాగే ప్రభుత్వం లో పెండింగ్‌లో ఉన్న రూ.9.90 కోట్ల డీజిల్ (ఆయిల్) సబ్సిడీ బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2024 జూన్ నెలలో విడుదల చేసి మత్స్యకారులకు అందించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటూ తగిన న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం లాగా ఎటువంటి వైఫల్యాలు లేకుండా వారికి సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఇటీవల విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన విస్తత గాలింపు చర్యలు చేపట్టిందన్నారు. భారత కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్టు అథారిటీతో పాటు సంబంధిత అన్ని సంస్థల సమన్వయంతో నిరంతర గాలింపు కొనసాగించామని తెలిపారు.

# చెత్త కుప్పలుగా బద్వేల్ పట్టణం.. పట్టించుకోని అధికార యంత్రాంగం

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (ప్రజా జ్యోతి)** గురువారం నాడు స్థానిక సిపిఐ కార్యాలయం జే వి భవనం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దుళ్ళపల్లి బాలు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బద్వేల్ పట్టణంలో చెత్త కుప్పలు ఎక్కడపడితే అక్కడ కుప్పలుగా చేరి బద్వేల్ పట్టణం చెత్తమయంగా మారుతున్న పరిస్థితులను చూస్తున్నామని మున్సిపల్ కమిషనర్ గారు పట్టణ పరిశుభ్రత గురించి పట్టించుకోవడం మర్చిపోయారని. పట్టణాభివృద్ధి డ్రైనేజీ పరిశుభ్రత మీద పెట్టాల్సిన శ్రద్ధ కార్మికులను వేధించడం మీద శ్రద్ధ చూపిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే బద్వేల్ పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని అలాంటి కార్మికులను వేధించడం మున్సిపల్ కమిషనర్ గారికి తగదని. బద్వేల్ పట్టణం సుందరీకరణలో భాగంగా కాలువలు రోడ్లు పునర్మాణం ప్రారంభించాలని 32 కోట్ల నిధులు తెచ్చామని చెప్పడం జరిగింది అవి ఎక్కడ ప్రారంభించారు ఎక్కడ ఖర్చు పెట్టారు ఎస్సీ కాలనీలలో ఎక్కడ ఎంత ఖర్చు చేశారు శ్వేత పత్రం విడుదల చేయాలని సిద్ధవటం రోడ్ లో చికెన్ షాపుల వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కాల్వ నిర్మాణం పనులు చేపట్టి పక్కనే ఉన్నటువంటి మట్టిని తొలగించకపోవడం కారణంగా ఆ మట్టి వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని దీనివల్ల




జనాలు ఇబ్బంది పడుతున్నారని రోడ్లను సరిచేయకుండా రోడ్లు శుభ్రంగా లేవని కార్మికులను వేధించడం ఎంతవరకు సబబుఅని.బద్వేల్ పట్టణంలో వార్డుల వారిగా తిరుగుతున్న సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా ఆలోచించకుండా కార్మికులను వేధించడం సరైనది కాదని వారు అన్నారు ఉన్నటువంటి డ్రైనేజీ పట్టణంలో సమస్యలను పేరుకుపోతున్న చెత్తను తొలగించడం పై దృష్టి సారించాలని ఆయన అన్నారు. పట్టణంలో వీధి కుక్కలు పిచ్చికుక్కలు వీరవిహారం చేస్తున్నాయని వీటిని అరికట్టడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ.జిఎల్ నరసింహ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి మునిర్త్నం. బాబు. పాల్గొన్నారు.

## నేడు కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు పాత్రికేయుల సమావేశం



**బనగానపల్లె :జులై=09 ప్రజాజ్యోతి** రేపు అనగా 10-07-2026 వ తేదీ శుక్రవారం ఉదయం 9-30 గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి స్వగృహం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది.కావున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావాలని కోరడమైనది.

## ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి కి ఉపాధ్యాయ జేఏసీ వినతి



**ఎమ్మిగనూరుజులై 09 (ప్రజాజ్యోతి ):**ఉపాధ్యాయులు సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ (జీూజ) ఎమ్మిగనూరు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డికి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ ప్రధాన డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తూ, పీఆర్సీ మరియు డీఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. వీటితో పాటు కొత్త పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని, హెల్త్ కార్డుల వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిబంధన నుండి మినహాయింపు ఇవ్వడంతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల వినతులపై ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి సానుకూలంగా స్పందించారు. విద్యావ్యవస్థకు ఉపాధ్యాయులే వెన్నెముక అని కొనియాడిన ఆయన, వారి న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యారంగ బలోపేతంతో పాటు ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు జేఏసీ అధ్యక్షుడు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి దావీదు, జేఏసీ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మినుములో సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు

పంటల వైవిధ్యీకరణ పథకంలో భాగంగా చెన్నూరులోని రైతు సేవా కేంద్రంలో వి.బి.యన్ -- 08 రకాలను దాదాపు 60 ఎకరాలకు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ. అర్. గిరీష్ కుమార్, యువ నిపుణులు, పంటల వైవిధ్యీకరణ పథకం మాట్లాడుతూ వరి పంటకు ప్రత్నామ్యాయంగా ఆరుతడి పంటలైన పప్పుదినుసులు మరియు నూనెగింజల పంటలతో పంట మార్పిడిని పోత్సహించడం ఈ పంటల వైవిధ్యీకరణ పథకం యొక్క ఉద్దేశ్యమని అయన తెలిపారు.ఈ సందర్భంగా రైతులకు ఈ పథకంలో భాగంగా వి.బి.యన్ -- 08 అనే మినుము రకాలను ఇవ్వడం జరిగిందని, వి.బి.యన్ -- 08 అనునది తమిళనాడు నుండి విడుదల చేయబడిన సాదా రకమని, కాయల మీద నూగు ఉండి, పల్లాకు తెగులును పూర్తిగా తట్టుకొనే రకమని తెలిపారు. మినుములో సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చునని, ఎకరానికి ఒక బస్తా డి.ఎ.పి లేదా 20-20-0-13 దుక్కిలో వేసుకోవలేనని, రైతులకు మేలి రకం విత్తనం ఇస్తున్నందువలన విత్తనోత్పత్తికి వైపు కూడా మొగ్గ చూపి తద్వారా అధిక ఆదాయాన్ని ఆర్జించాలని తెలిపారు. అలాగే మినుము పంటలో తప్పక విత్తనశుద్ధి చేయవలెనని తద్వారా మినుములో తొలి దశలో వచ్చే ఎండు తెగులు, రసం పీల్చే పురుగుల నుండి మొక్కలను కాపాడవచ్చని తెలిపారు, అలాగే వైరస్ తెగుళ్ళ నుండి పంటను రక్షించుకోవడానికి 4 సాళ్ల లో జొన్న, సజ్జ పంటలతో రక్షణ పంటలను అలాగే తెల్ల దోమ, తామర పురుగులు నివారణకు ఎకరాకు 20 చొప్పున పసుపు రంగు, మరియు నీలిరంగు జిగురు అట్టలను వాడుకోవాలని



రసాయన పురుగుమందులను విచక్షణారహితంగా వాడకుండా ఆర్థిక సహన పరిమితిని అనుసరించి వాడుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి కె. శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి, చెన్నూరు, అలాగే మండలానికి చెందిన వివిధ రైతు సేవ కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకురాల్లు, మరియు 50 మందికి పైగా రైతులు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బనగానపల్లెలో మీ భూమి- మీ హక్కు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**బనగానపల్లె:జులై=09 ప్రజాజ్యోతి** బనగానపల్లిలో రైతులకు రాజ ముద్రతో కూడిన పట్టా దారు పుస్తకాలను పంపిణీ చేసిన సీఎం ప్రతీ నెలా 9 తేదీన రీ సర్వే ప్రక్రియ పూర్తైన గ్రామాల్లో రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్న సీఎం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 6867 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి చేసి 29 లక్షల పట్టా దారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన కూటమి ప్రజా ప్రభుత్వం వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 9,929 గ్రామాల్లోనూ సర్వే పూర్తి చేసి 64,43 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్న ప్రభుత్వం బనగానపల్లిలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ బైరెడ్డిశబరి, జిల్లా ఎమ్మెల్యేలు



పాల్గొన్నారు

# రహదారిని తోడేసి పొలం చేసుకున్న స్వార్ధపరులు

**పర్యవేక్షణకు పాత్ర ఏసి చోద్యం చూస్తున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులు.**

**నంద్యాల :జులై=09 ప్రజాజ్యోతి** కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రహదారి సౌకర్యం కల్పిస్తే కొందరు స్వార్ధపరులు రహదాన్ని తోడేసి సాగు భూమిగా మార్చుకొని ఆక్రమణకు రహదారి విధ్వంసానికి పాల్పడిన సంఘటన సిరివెళ్ల మండలం గంగవరం మరియు మోత్కులపల్లి గ్రామాల మధ్య చోటు చేసుకున్నది వివరాల్లోకి వెళితే గంగవరం నుండి మోత్కులపల్లి కు వెళ్లే దారిని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనేక సంవత్సరాలుగా బీటి రోడ్డుకు నోచుకోని రహదారికి మోక్షం కల్పిస్తే కొందరు మాత్రం రహదారిని ఏకంగా తోడేసి సాగు భూమిని చేసుకోవడం జరిగిందని గంగవరం ఇసుకపల్లి మోత్కుపల్లి బోయలకుంట్ల తదితర గ్రామాల ప్రజలు పేర్కొన్నారు.రహదారులను పర్యవేక్షించి ఆక్రమణకు కబ్జాకు గురికాకుండా రహదారి వెంట ముళ్లపదలు పెరగకుండా



గుంతలు పడకుండా పర్యవేక్షించాల్సిన అధికారులు తమ పని కాదన్నట్లు వ్యవహరించడం జరుగుతుందని పలు గ్రామాల ప్రజలు విమర్శలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని ధ్వంసం చేసి ఆక్రమణకు గురిచేసి సాగుభూమిగా మార్చుకున్న వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని రహదారి

## నందవరం శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు.

**బనగానపల్లె:జులై=09 ప్రజా జ్యోతి** బనగానపల్లి మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం ప్రత్యేక పూజలు చేశారు.నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ ఈ ఓ ఎన్. శ్రీనివాస రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పి. వి. నాగార్జునరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి వి కుమార్ రెడ్డిలు ఆలయ మర్యాదలతో




ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధక్షిణ అనంతరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అర్చన, అభిషేకం, శ్రీ చక్రంకు కుంకుమార్చన తదితర విశేష పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తీర్థ ప్రసాదం అందజేసి ఆలయ మర్యాదలతో సన్మానం చేసి

## ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను పొడిగించి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి: సీపీఎం

**ఓటర్లను గందరగోళానికి గురిచేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి: ఐ.వి.**



**ఎటపాక, జూలై 9 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గోళ్ళగట్ట గ్రామంలో గురువారం సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సోందె రామారావు అధ్యక్షత వహించగా, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఐ.వి. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) పేరుతో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను అందరు అర్హులైన ఓటర్లు గుర్తించబడే వరకు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం పలువురు ఓటర్లు అందుబాటులో లేకపోవడంతో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యే వరకు ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను పొడిగించాలని కోరారు. ఎస్.ఐ.ఆర్. దరఖాస్తులు పూరించే సమయంలో ఫారంలో లేని వివరాలను అడిగి ఓటర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఐ.వి. విమర్శించారు. ఫారం నింపే సిబ్బందికి సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి తెలుసుకోవాలని, కానీ ఓటర్లను గందరగోళానికి గురిచేసి వారి ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి తీసుకురావద్దని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో నమోదు కాకపోతే అందుకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని, దీనిపై సమాధానం చెప్పాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కాక అర్జున్ దొర, మండల నాయకులు పద్మ, బుద్ధుల భద్రయ్య, జి. హుస్సేన్, సవలం రాము, పూనెం వెంకటరావు, నక్క సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## గోకవరంహైస్కూల్ వద్ద తాగి న్యూసెన్స్ చేసి వ్యక్తులపై కేసు నమోదు. ఎస్సై పవన్ కుమార్:




**తూర్పుగోదావరి జిల్లా/గోకవరం, జూలై 09,(ప్రజా జ్యోతి):**గోకవరం గ్రామం జడ్.పి హైస్కూల్ ప్రాంగణంలో మద్యం సేవించి ప్రజలకు, విద్యార్థులకు అసౌకర్యం కలిగించే విధంగా న్యూసెన్స్ సృష్టిస్తున్న కొందరు వ్యక్తులపై గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ కేసు నమోదు చేసి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, గోకవరం వారి వద్ద బైండ్ ఓవర్ చేసినారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీలు ప్రభుత్వ, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి, న్యూసెన్స్ సృష్టించి, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని, ముఖ్యంగా విద్యాసంస్థలు దేవాలయాలు, ప్రజా నివాసాల మధ్య ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబడవని, ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మద్యం సేవించి ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గమనించిన వెంటనే తన ఫోన్ నెం.: 9440904830 కు సమాచారం ఇవ్వాలని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## తక్కువ ధరలో ప్లాట్లు-కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**ఎమ్మిగనూరు జులై 09(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలో ని బనవాసి సమీపంలో కుడా ఆధ్వర్యంలో 18 ఎకరాల్లో 'ఎన్టీఆర్ స్మార్ట్ సిటీ' ఏర్పాటు చేయనున్నారు. తక్కవ ధరలకు ప్లాట్లు అందుబాటులోకి తీసుకు వస్తామని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డితో సంప్రదించి ప్రారంభ తేదీ ప్రకటిస్తామని చెప్పారు. ప్లాట్లు డ్రా(డిప్) విధానంలో కేటాయిస్తామని, తాగునీటి పైపైన్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## సరికొత్త రికార్డ్!..

**ఏజెన్సీలోవిరిసిన తొలి మహిళా డాక్టర్ పండా తేజశ్రీ ఎం.బి.బి.ఎస్,(ఎం.డి)కి సి.పి.ఎం,పార్టీ అభినందనలు!**



**వి.ఆర్.పురం,జూలై,9(ప్రజాజ్యోతి** ప్రతినిధి)విలీన మండలాలైన, వరరామచంద్రాపురం, చింతూరు, కూనవరం, యటపాక ప్రాంతాల ఏజెన్సీచరిత్రలో,నూతన అధ్యాయం,సరికొత్త రికార్డు సృష్టిస్తూ,మొట్టమొదటి గిరిజన మహిళా గైనిక్/జనరల్ మెడిసిన్ పీ.జీ వైద్యురాలిగా డాక్టర్ పండా తేజశ్రీ,ఎం.బి.బి.ఎస్,డఎం.డి, పట్టాపొందినందుకు, సి.పి.ఎం,పార్టీ పోలవరం జిల్లా కమిటీ తరపున విప్లవాత్మక అభినందనలు తెలియజేస్తున్నాము. రెవిన్యూ డిపార్ట్మెంట్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న పండా. రామకృష్ణ,కూతురిగా,నేడు అత్యున్నత వైద్యవిద్య, పూర్తి చేయడం అసాధారణమైన విషయం.ఎన్నో భౌగోళిక అంతరాలు, వసతులలేమితో కూడిన ఏజెన్సీ ప్రాంతంనుండి ఒకగిరిజన బిడ్డ,ఈస్థాయికి ఎదగడం యావత్ ఆదివాసీ సమాజానికే గర్వకారణం. అడవిబిడ్డల ఆరోగ్యంపై,ఇక్కడి ప్రత్యేక వాతావరణ పరిస్థితులు మరియు వ్యాధులపై పూర్తిఅవగాహనఉన్న తేజశ్రీ వంటి నిపుణులైన వైద్యులసేవలు ఏజెన్సీ ప్రాంతానికి ఎంతో అవసరం.సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మెరుగైన వైద్యసేవలను అందిస్తూ,ఎంతోమంది పేద గిరిజనుల ప్రాణాలు కాపాడాలని, భవిష్యత్తులో మరెందరో గిరిజన విద్యార్థులకుమార్గదర్శిగానిలవాలని ఆకాంక్షిస్తున్నాము.? ఈఅద్భుత విజయాన్ని సాధించిన డాక్టర్ తేజశ్రీకి,ఆమెను ఉన్నతంగా బాల్యంనుండి, తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, సి.పి.ఎం,పార్టీ,పోలవరంజిల్లా కమిటీ హృదయపూర్వక శుభాకాంక్షలుతెలియజేస్తుందని,తెలిపారు.

## ఆర్ యస్ రంగాపురం పీహెచ్‌సీలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద 95 మందికి ఎక్స్‌రే పరీక్షలు



**బేతంచెర్ల: జూలై 9, (ప్రజా జ్యోతి)**టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఆర్ యస్ రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రత్యేక క్షయవ్యాధి (టీబీ) నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ అబ్దుల్ అలీం, డాక్టర్ మూర్తుజావలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్షయవ్యాధిని ముందస్తుగా గుర్తించే లక్ష్యంతో రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్న 95 మందికి ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా పూర్తిగా నయం చేసుకోవచ్చని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు , సీహెచ్ఓ సింధు, శివకుమార్, నరసింహతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## సదరన్ క్యాంపు అర్ధగంట ఓపెన్ లో ఉంటే ఎవరికి ఉపయోగపడుతుంది

**:సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి**




**గుంతకల్లు జూలై 9 (ప్రజా జ్యోతి ):** సదరన్ క్యాంపు అర్ధగంట ఓపెన్‌లో ఉంటే ఎవరికి ఉపయో గపడు తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 8వ తేదీన దివ్యాంగుల సదరన్ క్యాంపు సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నశీ అని ప్రభుత్వం ప్రకటన ఇచ్చింది. వికలాంగుల అందరూ సచివాల యాలకు వెళ్లి నమోదు చేయించు కోవలి అని హారువులు అయిన దివ్యాంగులకు తద్వారా సదరన్ సర్టిఫికేట్‌లు వస్తుందని వాట్సాప్‌లో ఫేస్బుక్లో వుదరగొడుతు న్నారు. ప్రచారం వల్ల అర్హులైన దివ్యాంగులశీదరూ సచివాలయాలు చుట్టూ తిరిగి అనేక కారణాలతో ఇంటికి వెళుతు న్నారు. ఉదాహరణకి విద్యుత్ లేదనో, వెబ్సైట్ ఓపెన్ కలేదు అని, వెబ్సైట్ ఎప్పుడే క్లోజ్ అయిందని చెప్పి సంబంధిత అధికారులు వికలాంగులను ఇండ్లకు పంపుతున్నారు. వారు ఉదయం నుండి సాయంత్రం వరకు సచివాలయం దగ్గరే ఉన్న వెబ్సైట్ ఎప్పుడో ఓపెన్ అవుతుందో, ఎప్పుడు క్లోజ్ అయిందో తెలియక తికమక పడుతు న్నారు. వికలాంగులను మోసం చేసే పద్ధతి నే రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. కేవలం అర్ధగంట మాత్రమే వెబ్సైట్ ఆన్‌లో ఉంటుంది అని సచివాలయ ఉద్యోగులు అంటున్నారు. మరి ఇలాంటి సదరన్ క్యాంపులు ఏర్పాటు చేసిన ఏమిటికి ఉపయోగ మని వికలాంగులు బాధపడు తున్నారు. అదేవిధంగా వికలాంగులకు తగు న్యాయం చేసే పద్ధతుల్లో రాష్ట్ర ప్రభు త్వం లేదని తేటతెల్లమవు తుంది. పబ్లిసిటీకి ఒక వార్త, అములోకి పోతే పూర్తిగా విఫలం అయిందని ఆయన అన్నారు.

## శంఖవరం వీూా ఆఫీసు తాత్కాలికంగా సచివాలయం-3 కి తరలింపు,

**ఎంపీపీ పర్వత రాజబాబు**




**శంఖవరం, జులై 9 (ప్రజాజ్యోతి న్యూస్)** శంఖవరం మండల ప్రజాపరిషత్ భవనం శిధిలావస్థకు చేరడంతో, నూతన భవన నిర్మాణం పూర్తయ్యే వరకు కార్యకలాపాలను తాత్కాలికంగా శంఖవరం సచివాలయం-3 నుండి నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ పర్వత రాజబాబు తెలిపారు. ఎంపీపీ ఆఫీసులోని అన్ని విభాగాలు సచివాలయం-3 నుండి పనిచేస్తాయని. ప్రజలు తమ పనుల కోసం సచివాలయం-3 కి రావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పర్వత రాజబాబు మాట్లాడుతూ, పాత ఎంపీపీ భవనం పూర్తిగా శిథిలమై ప్రమాదకరంగా ఉంది. ఉద్యోగుల భద్రత, ప్రజల సౌకర్యం దృష్ట్యా తాత్కాలిక ఏర్పాటు చేశాం. ఇప్పటికే పై అధికారులకు భవన పరిస్థితి గురించి నివేదిక పంపడం జరిగింది. త్వరలోనే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు అవుతాయని నూతన భవనం వచ్చే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తామని ఎంపీపీ రాజబాబు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్ర, పుష్యమికీర్తి, పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు, వెంకయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

# సమత్యుల ఎరువుల వాడకం పై అవగాహనా



కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు వారి ఆధ్వర్యంలో చెన్నూరులోని రైతు సేవా కేంద్రంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. టీ. మహేష్ బాబు శాస్త్రవేత్త విస్తరణ విభాగం మాట్లాడుతూ విచక్షణా రహితంగా రసాయనక ఎరువులను వాడడం వల్ల భూసమతుల్యత దెబ్బతిని పంట ఉత్పాదకత తగ్గిపోతుంది అని, కేవలం రసాయన ఎరువుల ద్వారా పంటను పండిస్తున్న రైతులు నేల మరియు పంట ఉత్పాదకపై హానికరమైన ప్రభావాన్ని చూపుతూ పోషకాల సమతుల్యత లోపించడం జరుగుతున్నది. ప్రస్తుత సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయంలో వాడే వివిధ సేంద్రియ ఎరువులలో జీవన ఎరువులు వాడకం ద్వారా తక్కువ ఖర్చుతో భూమి సారవంతం అయ్యేలా చేయొచ్చని ఇందుకోసం అవగాహనా కల్పించడానికి భారత ప్రభుత్వం జూన్ ఒకటవ తేది నుండి జూన్ 30 తేది వరకు దేశ వ్యాప్తంగా ఈ కేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రాలు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు అయన తెలియజేశారు.డా. యన్. కృష్ణప్రియ, సమన్వయకర్త, ఏరువాక కేంద్రం, ఊటుకూరు వారు మాట్లాడుతూ విచక్షన రహిత ఎరువుల వినియోగం వల్ల భూకాలుష్యశీ జరగడమే కాకుండా నేల చౌడుబారి ఉత్పాదక శక్తి తగ్గి పోతుందని ఆలాగే పంట ఖర్చు పెరిగి పోతుందని భుసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగించాలని, కేవలం రసాయనిక ఎరువులు మాత్రమే కాకుండా జీవన ఎరువులు, పచ్చిరోట్ట ఎరువులు, పశువుల ఎరువు మరియు వానపాముల ఎరువుల వంటి వాటిని వినియోగించడం వలన భూమి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా పర్యవరణ మరియు మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చునని అమె తెలిపారు. తమ ఏరువాక కేంద్రం యొక్క సేవలను మరియు తమ కేంద్రం అందిస్తున్న వరి, కంది, మినుము, రాగి, వంటి పంటల చిరు సంచులను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడి పొందవలెనని ఆమె తెలిపారు.శ్రీమతి కె. శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి, చెన్నూరు మాట్లాడుతూ భుసార పరీక్షల ప్రయోజనాల గురించి, ఎ.పి.ఎయిమ్స్ యాప్ గురించి, విత్తనశుద్ధి ఆవశ్యకత గురించి అలాగే వ్యవసాయ యాంత్రీకరణ గురించి సమగ్రంగా వివరించారు.శ్రీమతి సుచిత్ర, వ్యవసాయ అధికారి, జిల్లా వనరుల కేంద్రం, కడప వారు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని తెలియజేశారు అలాగే మట్టి నమూనా సేకరణ పద్ధతుల గురించి నమూనా విశ్లేషణ పత్రంలో పొందుపరిచే అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. యూరియా సిఫరాస్సు చేసిన దశలలో మాత్రమే వేయవలెనని మరియు కాంప్లెక్స్ ఎరువులను ఆఖరి దుక్కిలో వేసుకోవాలని తద్వారా పంట ఖర్చు తగ్గించుకోవడమే కాకుండా అధిక దిగుబడి పొందవచ్చునని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ. అర్. గిరీష్ కుమార్, యువ నిపుణులు, చెన్నూరు మండలానికి చెందిన వివిధ రైతు సేవ కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకురాల్లు, మరియు 50 మందికి పైగా రైతులు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆదివాసుల ప్రాణాలకు రక్షణ ఏది..?

### అధికారుల నిర్లక్ష్యమే నా కూతురు మరణానికి కారణం: మృతురాలి తండ్రి సూట్రూ లక్ష్మణ్ రెడ్డి

### కొండరెడ్డి ఆదివాసి విద్యార్థిని సమ్మక్క ప్రియ మృతిపై సమగ్ర విచారణకు డిమాండ్








**కూనవరం, జూలై 9 ( ప్రజా జ్యోతి )**అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కొత్త కార్మాన్ కొండ గ్రామానికి చెందిన కొండరెడ్డి ఆదివాసి విద్యార్థిని సూట్రూ సమ్మక్క ప్రియ (18) అకాల మరణం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ బైపీసీ ఫలితాల్లో 594 మార్కులు సాధించి ప్రతిభ చాటిన ఆమె, పాము కాటుకు గురైన అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందడం కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.కోతులగుట్ట గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో చదువుకున్న సమ్మక్క ప్రియ ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా కష్టపడి చదివేది. కొండ ప్రాంతానికి చెందిన ఆదివాసి విద్యార్థినిగా తన ప్రతిభతో ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంది. కళాశాలలో ఉత్తమ విద్యార్థినిగా గుర్తింపు పొందిన ఆమె భవిష్యత్తుపై కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే చదువులో విజయాలు సాధించిన ఈ విద్యార్థిని జీవితం ఇంత త్వరగా ముగియడం స్థానికులను కలచివేసింది.మరణానికి కారణాలపై ప్రశ్నలు పాము కాటుకు గురైన సమ్మక్క ప్రియకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఉన్నత ఆసుపత్రికి రిఫర్ చేసినప్పటికీ, ఆ తర్వాత జరిగిన పరిణామాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చికిత్సలో జాప్యం జరిగిందా? సమన్వయం లోపించిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**“అధికారుల నిర్లక్ష్యమే కారణం” -- తండ్రి ఆవేదన**

“సకాలంలో అధికారులు స్పందించి పెద్ద ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుని ఉంటే నా కూతురు నేడు బతికి ఉండేది. అధికారుల నిర్లక్ష్యమే ఆమె మరణానికి కారణం” అని మృతురాలి తండ్రి సూట్రూ లక్ష్మణ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రిన్సిపాల్ నివాళి**

“మా కళాశాలలో చదివిన ఉత్తమ విద్యార్థిని సమ్మక్క ప్రియ అకాల మరణం మమ్మల్ని తీవ్రంగా కలిచివేసింది. నేను కళాశాలకు వచ్చినప్పటి నుంచే ఆమె చదువులో అసాధారణ ప్రతిభ కనబరిచేది. 2024--2026 విద్యా సంవత్సరంలో ఇంటర్ బైపీసీలో ఎలాంటి బ్యాక్‌లాగ్స్ లేకుండా 594 మార్కులు సాధించడం మా కళాశాలకు గర్వకారణం. ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఇలా మమ్మల్ని విడిచిపెట్టడం బాధాకరం” అని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాధిక పద్మశ్రీ తెలిపారు.

**సమగ్ర విచారణకు డిమాండ్**

సమ్మక్క ప్రియ మృతిపై సమగ్ర విచారణ జరిపి, వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం జరిగిందో వెలుగులోకి తీసుకురావాలని ఆదివాసి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నంద్యాల జిల్లా అభివృద్ధి హామీలను నెరవేర్చాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు



**నంద్యాల:జులై=09 ప్రజాజ్యోతి** కూటమి ప్రభుత్వం నంద్యాల జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, జిల్లాలో దశాబ్దాలుగా నలుగుతున్న పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన జిల్లా ప్రగతిని గాడిలో పెట్టడంలో సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు.?గతంలో అలగనూరు రిజర్వాయర్ నిర్మిస్తామని రైతులకు, ప్రజలకు పెద్ద ఎత్తున హామీ ఇచ్చారని, అయితే ఆ నిర్మాణ పనులను ఎప్పటిలోగా పూర్తి చేసి సాగునీరు అందిస్తారో ముఖ్యమంత్రి తన పర్యటనలో బహిరంగంగా వెల్లడించాలన్నారు. అదేవిధంగా నంద్యాల జిల్లా కేంద్రంలో ‘సీడ్ హబ్’ (విత్తన కేంద్రం) ఏర్పాటుకు సంబంధించి అసలు స్థల సేకరణ ఎక్కడ జరిగిందో, పనులు ఎక్కడివరకు వచ్చాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని నిలదీశారు. డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండలంలో టమోటా రైతులను ఆదుకునేందుకు ప్రతిపాదించిన టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఎంతవరకు పురోగతిలో ఉందో చెప్పాలని, అది కేవలం కాగితాలకే పరిమితమైందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన నిల్వ సౌకర్యాలు, ప్రాసెసింగ్ యూనిట్లు లేక జిల్లాలో టమోటా రైతులు రోడ్లపై పంటను పారబోసుకునే పరిస్థితి నేటికీ మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బనగానపల్లె నియోజకవర్గంలోని పీడిత ప్రాంతమైన దద్దనాల చెరువును ఎస్సార్బీసీ కాల్వ ద్వారా కృష్ణా నీటితో నింపి, ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందో పాలకులు సమాధానం చెప్పాలన్నారు. వలసల జిల్లాగా పేరుగాంచిన నంద్యాలలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేయడం దారుణమన్నారు. మరోవైపు శ్రీశైలం ముంపు నిర్వాసితులు తమ న్యాయమైన పరిహారం, సమస్యల పరిష్కారం కోసం గత 104 రోజులుగా నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నా కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా చొరవ తీసుకుని, నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యను తక్షణమే పరిష్కరించి ఈ క్షణమే దీక్ష విరమింపజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఆరు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలని జిల్లాలో సాగు, తాగునీరు, నిరుద్యోగం లాంటి ఎన్నో జ్వలంత సమస్యలు ఉన్నాయని, జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు తీసుకురావాలని సూచించారు. జిల్లా అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోందని, ఇప్పటికైనా ప్రత్యేక శ్రద్ధ చూపి జిల్లా ప్రగతికి సహకరించాలని, లేనిపక్షంలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను, రైతులను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని రంగనాయుడు హెచ్చరించారు.

# ఆడపడుచులకు నాలుగో విడత బంగారు వరలక్ష్మి కానుక పంపిణీకి శ్రీకారం

## ఆషాడ, శ్రావణమాసంలో 25 వేలు పట్టు చీరలు పంపిణీ చేస్తాం.

## రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు:

**తూర్పుగోదావరి జిల్లా/గోకవరం, జులై 09,(ప్రజా జ్యోతి):** మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతి ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం నాలుగో విడత పంపిణీకి సిద్ధం చేశామని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మహిళలకు బంగారు వరలక్ష్మి కానుకను ఉచితంగా అందజేయడం జరిగిందని తెలిపారు. మహిళలలో భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ ఏడాది నాలుగో విడత బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని, అదే విధంగా కంబాల కానుక వనితల వేడుక కార్యక్రమంలో భాగంగా మహిళలకు పట్టుచీరలు పంపిణీ, ఈ రెండు కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కిర్లంపూడి, గండేపల్లి, జగ్గంపేట, గోకవరం, నాలుగు మండలాల్లోని 22 గ్రామాలను ఎన్నుకోవడం



జరిగిందని ,ఆయా గ్రామంలోని మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేస్తామన్నారు. ఇది వరకు లక్కీడ్రా నిర్వహించి, డ్రాలో గెలిపోందిన మహిళలకు పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగేదని, ఇప్పుడు అలా కాకుండా ఒక గ్రామంలో ఉన్న మహిళలందరికీ సంపూర్ణంగా పట్టు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దాదాపుగా 25 వేలు పట్టు చీరలు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఆగస్టు 2వ తేదీ నుంచి బంగారు వరలక్ష్మి కానుక నాలుగోవ విడత ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, ఆళ్ల శివ నాగరాజు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, వీరాంజలి తదితరులు పాల్గొన్నారు...

# గుర్తు కొస్తున్నాయి!..

**బాల్యం జ్ఞాపకాలు భలే ఉంటాయి!..**

**45 ఏళ్ళ తర్వాత కలుసు కున్న పూర్వమిత్రులు!..**

**బాల్యం విశేషాలు కలిసి పంచుకున్నవేళ!..**

**సంతోషంలో బాల్య మిత్రులు!..**

వి.ఆర్.పురం,జూలై9(ప్రజాజ్యోతి ప్రతినిధి)ఎప్పుడో పూర్వవిద్యార్థులు సుమారు 45 ఏళ్ళ క్రితం తరగతి,గదిలో చదువుకున్న బాల్య స్నేహితులు... సడన్ గా 45 ఏండ్ల తర్వాత ఒక్క సారిగా కలుసుకున్నారు.అబ్బా!వారిలో ఆనందంపట్టుకోలేక పోయాం అరేయ్ కృష్ణ,ఒరేయ్ రాజు,ఏంట్రా సత్తి,అంటూ పలకరింపులు,కేరింతలు కొట్టేరు. అమ్మా యిలైతే ఏంటి అసలు ఫోనులేదు నీనంబర్ కూడా లేదు,ఎంత మారిపోయావు అంటూ పలకరించుకుని సందడి చేశారు.ఇంతకీ ఆవేదిక రాజమండ్రి పెళ్లి వేడుకలో వి.ఆర్ పురం,1985 బ్యాచ్ విద్యార్థులు.

**కలుసుకున్న పూర్వ విద్యార్థులు!..**

పూర్వ విద్యార్థుల కలయిక.1984-85 సంవత్సరంలో వి.ఆర్.పురం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,6.వతరగతి, నుంచి10,వ తరగతి వరకు చదువుకున్న స్నేహితులు అందరూ ఈనెల 8వతేదీన రాజమండ్రిలో జరిగిన స్నేహితురాలు బచ్చు కమల,అమ్మాయి వివాహానికి స్నేహితులందరము కలిసి రాజమండ్రిలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.అనంతరం మాకులెక్కల మాస్టర్ గా పనిచేసినటువంటి బచ్చు నలినీ కుమార్,దంపతులకు సన్మానం చేయడం జరిగింది. ఈసందర్భంగా మాస్టర్ పిల్లలని చూసి ఎంతో సంతోషపడ్డారు.ఆనందంతో కళ్ళలో ఆనంద బాష్పయాలు వచ్చాయి.ఈసందర్భంగా లెక్కల మాస్టర్ నలినీ కుమార్, మాట్లాడుతూ, ఎప్పుడో గత45 సంవత్సరాల క్రితంమీకు పాఠాలు బోధించిన నన్ను మర్చిపోకుండా గుర్తుంచుకొని ఇంతటి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నాటి, నా విద్యార్థులందరినీ మరిచిపోలేనని ఇంతటి ఆనందాన్ని కలిగించిన మీరుఎప్పుడూ నాకుగుర్తు ఉంటారని అప్పట్లో జరిగిన కొన్ని మధుర క్షణాలను ఆయన గుర్తు చేసుకొని ఆనందంతో కన్నీటి బాష్పాలు రాల్చారు.నీకు పాఠాలు బోధించిన గురువులను ఇప్పటికే మరిచి పోకుండా, గుర్తుంచుకున్నందుకు మీఅందరికీ ఎలాకృతజ్ఞతలు చెప్పాలో తెలియడం లేదని సంతోషం వ్యక్తం చేశారు.ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు అద్దంకి రమణ రావు,(ఖమ్మం) సీతా రత్నం (వేలేరుపాడు)ఎస్.కె సాజహాన్, (అశ్వా రావుపేట)ఏ.ఎస్.ఎస్, చారి(కొత్తగూడెం) తదితరులు పాల్గొన్నారు.









# మండలంలో డెంగ్యూ,జ్వరాల కలకలం!..







**అప్రమత్తమైన ఆరోగ్యసిబ్బంది!..**

**మెడికల్ క్యాంపు నిర్వహించాం!..**

**డోర్ "టూ"డోర్ విజిట్ చేస్తున్నాం!..**

**అవసరమైతే చిట్టింగ్ క్యాంపు ఏర్పాటుచేస్తాం!..**

**డాక్టర్ స్వర్ణలత!..**

**వి.ఆర్.పురం,జూలై 9(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వి.ఆర్.పురం మండలం ముమ్మడివరం గ్రామంలో డెంగ్యూ జ్వరాలు కలకలం సృష్టిస్తున్నాయి. గ్రామానికి చెందిన పలువురు తీవ్ర జ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వీరిలో సుమారు పది మందికి డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు సమాచారం. అయితే బాధితులెవరికీ మేజర్ ఇబ్బందులు లేవని,అందరి ప్లేట్‌లెట్స్ కౌంట్ సుమారు 2 లక్షల వరకు ఉండటంతో ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. బాధితులంతా ప్రస్తుతం"కోతులగుట్ట"ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యుల నిరంతర పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.?

**ఆశా కార్యకర్త సమయస్ఫూర్తి!..**

ఉమ్మడివరం గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరూ తీవ్ర జ్వరంతో ఆసుపత్రికి వెళ్లగా, అక్కడి సిబ్బంది వారినిపరీక్షించి జ్వరంతీవ్రత దృష్ట్యా ఆసుపత్రిలో చేరాలని సూచించారు. అయితే, వారు సిబ్బంది మాటవినకుండా ఇంటికి తిరిగివచ్చేశారు.విషయం తెలుసుకున్న స్థానిక ఆశా కార్యకర్త,పాయం మంగ,వెంటనే వారి ఇంటికి వెళ్లి,డెంగ్యూ వల్ల వచ్చే ప్రమాదాలను వివరించి, నచ్చజెప్పి తిరిగి ఆసుపత్రికి పంపించేందుకు,తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.?ఆరోగ్య సిబ్బంది అప్రమత్తం వైద్యుల కీలక సూచనలు, నిర్ణయాలు, గ్రామంలో డెంగ్యూ కేసులు నమోదవడంతో ముమ్మడివరం మరియు పరిసర ప్రాంతాల్లో ఆరోగ్య సిబ్బంది ముమ్మరంగా పర్యటిస్తున్నారు.ఈసందర్భంగా డాక్టర్ స్వర్ణలత, (ఆయుర్వేద) మండలప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.

**ప్లేట్‌లెట్స్ కౌంట్ ముఖ్యం!..** సాధారణంగా డెంగ్యూ వచ్చినప్పుడు ప్లేట్‌లెట్స్ పడిపోయే ప్రమాదం ఉంటుంది. ప్రస్తుత బాధితులకు 2 లక్షల వరకు ప్లేట్‌లెట్స్ ఉండటం ఉపశమనం కలిగించే విషయమే అయినప్పటికీ,నిర్లక్ష్యం చేయకుండా వైద్యులపర్యవేక్షణలో ఉండటంఅవసరం.

**స్వీయ వైద్యంవద్దు!..**

జ్వరంవచ్చిన వెంటనే సొంతంగా మెడికల్ షాపుల్లో మాత్రలు తెచ్చుకుని వేసుకోవడమో చేయకూడదు.ముఖ్యంగా డెంగ్యూ అనుమానం ఉన్నప్పుడు పెయిన్ కిల్లర్స్ (నొప్పి నివారణ మాత్రలు) వాడటం అత్యంత ప్రమాదకరం.

**ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి!..**

డెంగ్యూజ్వరంలో శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. కాబట్టి



ఓ.ఆర్.ఎస్ ద్రావణం, కొబ్బరినీళ్లు,మంచినీరు,పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి.పరిశుభ్రతతోనే డెంగ్యూకుఅడ్డుకట్ట వేయవచ్చునని వివరించారు. డెంగ్యూ వ్యాప్తికి కారణమయ్యే 'ఈడిస్' దోమలు పగటిపూట మాత్రమేకుడతాయని,ఇవి నిల్వఉన్న మంచినీటిలోనే పెరుగుతాయని డాక్టర్ స్వర్ణలత స్పష్టం చేశారు.?ఇళ్ల పరిసరాల్లో నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలని,విజ్ఞప్తి చేస్తున్నారు.?పాత టైర్లు,కొబ్బరి బోండాలు,కూలర్లు,పగిలిన కుండల్లో నీటిని పారబోయాలి. దోమతెరలు వాడటం,శరీరాన్ని దోమలు కుట్టకుండా డ్రస్ వేసుకోవడం ద్వారా దోమల కాటు నుండి రక్షణ పొందవచ్చునని,సూచనలు చేశారు.?జ్వర లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికివచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని, వరరామచంద్రాపురం,మండల వైద్య అధికారులు డాక్టర్ నీలోఫర్, ఆయుర్వేద డాక్టర్ స్వర్ణలత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఏబీవీపీ 78 ఆవిర్భవ దినోత్సవం మరియు జాతీయ విద్యార్థి దినోత్సవం



**గుంతకల్లు జులై 9 (ప్రజా జ్యోతి):** ఏబీవీపీ గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో జులై 9 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 78 ఆవిర్భావ దినోత్సవం మరియు జాతీయ విద్యార్థి దినోత్సవం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ హాజరై మాట్లాడుతూ "దేశ పునర్ని ర్మాణమే ధ్యేయంగా" 1949 జూలై 9 ఢిల్లీలో ఓం ప్రకాష్ బెహల్ అనే ప్రొఫెసర్ కేవలం 5 గురు విద్యార్థులతో మొదలై నేడు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతూ విద్యార్థుల్లో దేశభక్తి ,జాతియ వాదులుగా తీర్చిదిద్దుతు కేవలం విద్యార్థి సమస్యలకే పరిమితం కాకుండ దేశ శ్రేయస్సు కోసం నిరంతరం ముందు ఉంది అని తెలియజేస్తూ స్థానికంగా గుంతకల్లు నందు ఉన్న కళాశాల విద్యార్థులతో శోభయాత్ర పూర్వ కార్యకర్తలు బండారు ఆనంద్, సుధాకర్, నాగార్జున చేతులమీదుగా శోభయాత్ర ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా 600 మంది విద్యార్థులు పాల్గొని జరిగింది. విద్యా శక్తి జాతీయ శక్తి అంటూ నినాదాలు చేస్తూ శోభయాత్ర నిర్వహించారు. జాతీయత ఊపిరిగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా చేసుకుని విద్యార్థి పరిషత్ గత 77 సంవత్సరాలుగా దేశం కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్య పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి.


**ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.**



**పాలకొల్లు/పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జులై 9.** పేద ప్రజలకు వైద్య ఖర్చుల ఆర్థిక భారం తగ్గించటానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు ఇచ్చి ఎంతగానో తోడ్పడుతున్నదని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గం లోని పేద కుటుంబాలకు చెందియున్న 87 మంది అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందియుండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 42లక్షల 94 వేల 937లు విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ గురువారం పోడూరు మండలంలోని కొమ్ముచిక్కాలలో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ అనారోగ్యంకు గురయి వైద్య చికిత్స పొందిన అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీలకు చెందిన మండల, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలి

**- దుర్గాదేవి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తూర్పు కాపు నేత మక్కా సాయిబాబా నాయుడు.**



**జి సిగడాం , ప్రజాజ్యోతి న్యూస్:**జి సిగడాం మండలం పెంట గ్రామంలో వెలసియున్న శ్రీ దుర్గా దేవి ప్రతిష్ట కార్యక్రమంలో తూర్పు కాపు రాష్ట్రాఅధ్యక్షులు , జనసేన పార్టీ నాయకులు మక్కా సాయి బాబు నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయి బాబు నాయుడికి ఘన స్వాగతం పలికారు. అనంతరం విఘ్నేశ్వర పూజ మండపాసనము జలాధివాసం చేరాదివాసం దాన్య దివాసం కార్యక్రమం చేస్తూ ప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలనంతరం అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పున్న అక్కల నాయుడు , పున్నన పాపినాయుడు, ఎందువ చిన్ననాయుడు , ఎంపీటీసీ మక్క శ్రీనివాసరావు ,మక్కా సత్తిబాబు ,పొందూరు పాపారావు , ఆలయ ధర్మకర్త కుప్పిలి సాయికుమార్, మక్కా పెద్ద అప్పలనాయుడు ,మక్కా ప్రముఖ సంఘ సేవకులు అప్పలనాయుడు సింహాద్రి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశానికి హాజరైన గాదిలింగేశ్వర బాబు

**గుంతకల్లు జూలై 9 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం లోని గుత్తి రోడ్ నందు రామంజి నూతన గృహప్రవేశానికి హాజరైన గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప సతీమణి మాజీ వార్డ్ కౌన్సిలర్ వెంకటలక్ష్మి అమ్మ, వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) హాజరైనారు.



# జగన్ రాయలసీమకు చేసిందేమిలేదు

**సీఎం చంద్రబాబు వల్లే రాయలసీమలో కొత్త పరిశ్రమలు, హార్టికల్చర్ హబ్ గా మారుతోంది.**

**జగన్ గారు అంటా జగన్ రెడ్డి అననూ.**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**నంద్యాల బనగానపల్లె ప్రజాజ్యోతి :జులై=09** నంద్యాల జిల్లా బనగానపల్లెలో గురువారం మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సీఎం సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఒకప్పుడు కరవు, వలసలు, సాగునీటి కొరతతో గుర్తింపు పొందిన రాయలసీమ నేడు నీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయం, పారిశ్రామికీకరణతో కొత్త దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాయలసీమ అపార అవకాశాలు కలిగిన ప్రాంతమని, ఉద్యానవన పంటలు, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్, రక్షణ రంగాల అభివృద్ధికి అనువైన ప్రాంతంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాయలసీమను దేశంలోనే ప్రముఖ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని ఉద్యానవన పంటల సాగులో గణనీయమైన భాగం రాయలసీమలోనే సాగు అవుతోందని, దీని ద్వారా సుమారు ఆరు లక్షల మంది రైతులు ప్రత్యక్షంగా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. విలువ ఆధారిత వ్యవసాయం, కోల్డ్‌చైన్ మౌలిక సదుపాయాలు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పారదర్శకమైన పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. దీంతో దేశీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని, ఫలితంగా కొత్త పరిశ్రమలు ఏర్పడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాయలసీమ ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో మరింత ముందంజలో నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఎస్. ఐ. ఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి
- అర్హులైన ప్రతీ ఒక్క ఓటరు పేరు జాబితాలో నమోదు కావాలి
- టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు



**పొందూరు , జ్యోతి న్యూస్ :**ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు పింఢి మండలం కేశవదాసుపురం గ్రామంలో యూనిట్ పరిధి లో టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను పార్టీ నాయకత్వానికి అధికార యంత్రాంగానికి తెలియజేసి తగు చర్యలు తీసుకునే విధంగా ఈ సమావేశాన్ని ఏరియటు చేశారు. ఈ సందర్భంగా గాడు నారాయణ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఓటరు జాబితా లో మరింత పారదర్శకతను పెంచేందుకు రూపొందించిన స్పెషన్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్. ఐ.ఆర్) ప్రక్రియను ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా సమర్థవంతంగా నిర్వహించాల న్నారు.అర్హులైన ప్రతీ ఒక్క ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని , అనర్హుల పేర్లను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్ ఏజెంట్లు ,సాధికార సారథులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

**- పిల్ల పనులను ప్రారంభించిన టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు**




**పొందూరు, జ్యోతి న్యూస్ :**పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామంలో నారాయణ పురం కాలువ నుండి మున్సిపేట ఊర అన్నపు వాని చెరువు వరకు పెనుబర్తి నీటి వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పిల్ల కాలువ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. కాలువల పునరుద్ధరణ తో సాగునీరు చివరి ఆయకట్టుకు కూడా చేరి రైతులకు ఎంతో మేలు చేకూరు తుందని తెలిపారు. వ్యవసాయమే రాష్ట్రానికి వెన్నుముక వంటిదని విశ్వసించి కూటమి ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుంద న్నారు. రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సీపాన వెంకట చక్రధర్ నాయుడు , నీటి సంఘం అధ్యక్షులు గురుగు బెల్లి రామారావు ,సీపాన వెంకట రమణారావు చౌదరి వెంకట రమణారావు , సంపత్ రావు ,వాసుదేవ రావు ,రైతులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం భూమి పూజ..



**హాలహర్వి జూలై 9 ప్రజా జ్యోతి:-** హాలహర్వి మండల కేంద్రంలో గురువారం ఎన్టీఆర్ కాలనీ లో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార అర్చక పురోహిత ప్రతినిధి సూర్యనారాయణ , ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ,గ్రామ పెద్దలు , యువకులు మహిళలు, నాయకులు కార్యకర్తలతో ఘనంగా భూమి పూజ నిర్వహించారు .ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ బోర్డు నుండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ ప్రతిష్ట కోసం దాదాపుగా దేవాలయం నిర్మాణానికి 20 లక్షలు రూపాయలు ,దేవాలయానికి కాంపౌండ్ కు 20 లక్షలు రూపాయలు మొత్తం 40 లక్షలు టి.టి.డి శ్రీవాణి ట్రస్ట్ కింద మంజూరు అయిందని అన్నారు. మరిన్ని దేవాలయాలు గ్రామాలలో నిర్మించుకోవడానికి కోసం కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు.మరిన్ని దేవాలయాలకు మా పార్టీ తరపున కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు భీమా రెడ్డి,జిల్లా మందిర అర్చక పురోహిత ప్రముఖ్ భరత్ కుబేర్, జిల్లా సంఘటన కార్యదర్శి ఆకుల భీమేష్, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్ రెడ్డి, అర్చకులు శ్రీనాథ్ శాస్త్రి, పవన్, గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆ కాలనీ యువకులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న ‘ సర్’ ఓటరు నమోదు ప్రక్రియ



**తాళ్లపూడి ,జులై 9,ప్రజా జ్యోతి న్యూస్** సర్ ఓట్ల ప్రక్రియలో భాగంగా అధికా రులకు నాయకులు తోడవడం తోఊపం దుకుందని చెప్పుకోవచ్చు తాళ్లపూడి లో బూత్ నెంబర్లు 22,23 ప్రాంతాలలో ఇప్పటి వరకు 76% సర్ ప్రక్రియ పూర్త యినట్లు అధికారులు తెలిపారు. మిగతా 24 పర్సెంట్ ఓట్ల సవరణ కూడా కేటా యించిన గడువుకు ముందుగానే పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మిగిలిన ఓటర్ లు పేర్లు చేర్పు, మార్పు, తొలగింపునకు గడువు ఇంకా కొద్ది రోజులు మాత్రమే మిగిలిన కారణంగా స్థానిక ఓటర్లు బి ఎల్ వో లకు సచివాలయ సిబ్బందికి సహకరించి ఎన్యూమరేషన్ ఫారం నింపి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సచివాలయ సిబ్బందికి మరియు బిఎల్ఓ లకు పార్టీ తరఫు నుండి బూత్ లెవెల్ ఏజెంట్లు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా ఆక్టివిటీ సెక్రటరీ వంబోలు పోసి బాబు, వైస్ ప్రెసిడెంట్ కొసన శివ, బీసీ నాయకుడు ఎడ్ల నాగబాబు మరియు సచివాలయ సిబ్బంది ఉన్నారు

## అక్రమ యూరియా రవాణాపై అధికారులు మెరుపు దాడి..! 171 బస్తాలు సీజ్ ఎరువుల దుకాణంపై కేసు నమోదు

### కూనవరంలో ఎరువులు అక్రమ రవాణా బట్టబయలు





**కూనవరం, జూలై 9: ప్రజా జ్యోతి** కూనవరం మండలంలోని పోచవరం కాలనీలో ఉన్న జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్ నుంచి అక్ర మంగా తరలిస్తున్న యూరియా ఎరువులపై రెవెన్యూ, వ్యవ సాయ శాఖ అధికారులు సంయుక్తంగా మెరుపు దాడి నిర్వ హించారు.తహసీల్దార్‌కు అందిన సమాచారం మేరకు రెండు ట్రాక్టర్లలో తరలిస్తున్న 79 యూరియా బస్తాలను మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ రెవెన్యూ సహాయకులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం త హసీల్దార్, మండల వ్యవసాయ అధికారి కలిసి నిర్వహించిన విచారణలో దుకా ణంలో నిల్వ ఉన్న మరో 92 బస్తాలు గుర్తించారు. మొత్తం 171 యూరియా బస్తాలను సీజ్ చేసి, భద్రత కోసం పీఏసీఎస్ (సొసైటీ) గోదాంలో నిల్వ చేశారు. అలాగే అక్రమ రవాణాకు ఉపయోగించిన రెండు ట్రాక్టర్లను తహసీల్దార్ కార్యాలయంలో సేఫ్ కస్టడీలో ఉంచారు.ఈ ఘటనపై మండల వ్యవసాయ అధికారి, ఫెర్టిలైజర్ ఇన్‌స్పెక్టర్ జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్‌పై 6 ఏ కేసు నమోదు చేశారు. సంబంధిత కేసు ఫైల్‌ను 24 గంటల్లో జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా సమక్షంలో తదుపరి చర్యల కోసం సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా



**గుంతకల్లు జూలై 9 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించా లని గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఏఈ రఘు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా కూడా గాలికి వాలిపోయిన విద్యుత్ స్తంభాలు కనిపిస్తున్నాయి అలాగే పెద్ద పెద్ద చెట్లు విరిగి విద్యుత్ లైన్ మీద పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నాయి అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు ఒక స్తంభానికి ఒక స్తంభానికి మధ్యలో 40 నుంచి 50 మీటర్లు ఉండటం వలన విద్యుత్ వైర్లు చాలా కిందికి వేలాడుతూ ప్రమాద స్థాయికి చేరుకున్నాయి దీనితోపాటు గత 35 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన స్తంభాలు విరిగిపోయాయి ఈ స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి అలాగే పట్టణంలో చాలా ప్రాంతాల లో విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు వందల మీటర్ల దూరం నుంచి విద్యుత్ కనెక్షన్ తీసు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి చోట ప్రభుత్వం ఏర్పాటుచేసిన పథకాల ద్వారా ఉచితంగా విద్యుత్ స్తంభాలు తీగలు ఏర్పాటు చేయాలి విద్యుత్ అంతరా యం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు చంద్రశేఖర్, అబ్దుల్లా శాస, సుగుణ, రాము, జ్యోతి రాణి, అల్లా బకాష్, షేక్షావలి, మహబూబ్, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యపై స్పందించిన బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ

### అక్రమ పార్కింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 09 (ప్రజా జ్యోతి)**బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధవటం రోడ్డులో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యపై బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ తక్షణమే స్పందించారు. ఈ మార్గంలో సిండికేట్ బ్యాంక్, ఎల్ఐసి ఆఫీస్, పాఠశాల, టింబర్ డిపో, పలు గోడౌన్లు మరియు వ్యాపార సముదాయాలు ఉన్నాయి. కొందరు వాహనదారులు తమ వాహనాలను ఇష్టానుసా రంగా రోడ్లపైనే పార్క్ చేయడం వల్ల నిత్యం భారీగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. రోడ్డుపై అక్రమ పార్కింగ్ కారణంగా అంబులెన్స్, ఫైర్ ఇంజన్ వంటి అత్యవసర వాహనాలు వెళ్లడానికి కూడా దారి లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ తీవ్రమైన సమస్యపై ఆ ప్రాంతానికి చెందిన స్థానికులు షేక్ రియాజ్, మహమ్మద్ రఫీ, అఫ్రిద్, ఫయాజ్, సుహెబ్, నిషార్ తదితరులు బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణను స్వయంగా కలిసి సమస్యను వివరించారు. ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానికుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన అర్బన్ సీఐ, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా రోడ్లపై అక్రమంగా వాహనాలు నిలిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరియు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

## ఎల్-నినో పరిస్థితుల్లో వ్యవసాయ నిర్వహణపై వారాంత శిక్షణ - డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు జులై 09(ప్రజాజ్యోతి ):**మండల పరిధిలో ని కేవీకే బనవాసిలో ఎల్–నినో పరిస్థితుల్లో వ్యవసాయ నిర్వహణ అనే అంశంపై వారాంత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పరిసర ప్రాంతాలకు చెందిన 40 మంది రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. కె. రాఘవేంద్ర చౌదరి, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి, కేవీకే బనవాసి మాట్లాడుతూ, ఎల్–నినో పరిస్థితుల వల్ల వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వంటి పరిస్థితులు పంటలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులు నేల తేమ సంరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, సమర్థవంతమైన నీటి యాజమాన్యం, వాతావరణానికి అనుగుణమైన పంటల ఎంపిక, సమగ్ర పురుగు మరియు వ్యాధుల నిర్వహణ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు. వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను ఎప్పటికప్పుడు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దికెర వ్యవసాయ అధికారి రవి పాల్గొని, రైతులకు ప్రభుత్వ పథకాలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన వ్యవసాయ చర్యలు మరియు వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్తలు ఎల్–నినో పరిస్థితుల్లో పంటల నిర్వహణ, రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రీయంగా సమాధానాలు ఇచ్చి తగిన సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేవీకే బనవాసి శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సే కూటమి లక్ష్యం

- ఎస్. ఐ. ఆర్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి
- అర్హులైన ప్రతీ ఒక్క ఓటరు పేరు జాబితాలో నమోదు కావాలి
- టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు



పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు పిండి మండలం కేశవదాసుపురం గ్రామంలో యూనిట్ పరిధిలో టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులు , ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను పార్టీ నాయకత్వానికి , అధికార యంత్రాంగానికి తెలియజేసి తగు చర్యలు తీసుకునే విధంగా ఈ సమావేశాన్ని ఏరియటు చేశారు. ఈ సందర్భంగా గాడు నారాయణ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఓటరు జాబితా లో మరింత పారదర్శకతను పెంచేందుకు రూపొందించిన స్పెషన్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్. ఐ.ఆర్) ప్రక్రియను ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.అర్హులైన ప్రతీ ఒక్క ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని , అనర్హుల పేర్లను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్ ఏజెంట్లు ,సాధికార సారథులు , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించే దిశగా చర్యలు

- పిల్ల కాలువ పనులను ప్రారంభించిన టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు



**పొందూరు , ప్రజా న్యూస్ :** పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామంలో నారాయణపురం కాలువ నుండి మున్సిపేట ఊర అన్నపు వాని చెరువు వరకు పెనుబర్తి నీటి వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో పిల్ల కాలువ పనులను టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పిల్ల కాలువ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. కాలువల పునరుద్ధరణ తో సాగునీరు చివరి ఆయకట్టుకు కూడా చేరి రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. వ్యవసాయమే రాష్ట్రానికి వెన్నుముక వంటిదని విశ్వసించి కూటమి ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సీపాన వెంకట చక్రధర్ నాయుడు , నీటి సంఘం అధ్యక్షులు గురుగు బెల్లి రామారావు ,సీపాన వెంకట రమణారావు , చౌదరి వెంకట రమణారావు , సంపత్ రావు ,వాసుదేవ రావు ,రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పితాని పర్యటన

పెనుగొండ, వడలి పెనుమంట్ర మండలంలో గురువు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు



**పోడూరు (ప్రజా జ్యోతి), జూన్ బి9 :** ఆచంట శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పెనుగొండ పెనుమంట్ర మండలాల్లో పర్యటించి అభివృద్ధి గ్రామాలకు ముఖ్య అతిథిగా హాజరవుతారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి ఆంజనేయులు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.పెనుగొండ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) ఆవరణలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించే ఎరువుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని తెలిపారు. పెనుమంట్ర మండలం గరువు గ్రామంలో ఉదయం 11:00 గంటలకు బరియల గ్రౌండ్ వద్ద నూతన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు అన్నారు. పెనుగొండ మండలం వడలి గ్రామం, జాంపేటలో సాయంత్రం 6:30 గంటలకు నూతనంగా నిర్మించిన వెలమ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## అనివార్య కారణాలతో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పర్యటన రద్దు




**బేతంచెర్ల, జూలై 9,(ప్రజా జ్యోతి)** అనివార్య కారణాల దృష్ట్యా జూలై 10 శుక్రవారం బేతంచెర్ల మండలంలో నిర్వహించాల్సిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారి అన్ని అధికారిక కార్యక్రమాలు రద్దు చేసినట్లు తెలుగుదేశం పార్టీ బేతంచెర్ల కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీ ఆర్ ఎస్) కార్యక్రమాన్ని కూడా రద్దు చేసినట్లు పేర్కొంది. ఈ విషయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలందరూ గమనించి సహకరించాలని పార్టీ కార్యాలయం విజ్ఞప్తి చేసింది. తదుపరి కార్యక్రమాల వివరాలను త్వరలో తెలియజేస్తామని పేర్కొంది.

# ఏడుగురాళ్లపల్లి లో సీతారాముల విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవం



**చింతూరు జులై 9 ప్రజాజ్యోతి** మండలం లోని ఏడుగురాళ్లపల్లి గ్రామంలో సీత రాముల విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలు, నేడు మూలవిరాట్ల ప్రాణ ప్రతిష్ఠతో భక్తి శ్రద్ధల నడుమ ముగిశాయి. విగ్రహ దాతలు హైదరాబాద్ వారు కాగా, ముఖ్యఅతిథిగా ఆర్ ఎస్ ఎస్ నాలుగు జిల్లా ప్రచారక్ విభద్రరాజు, హిందూ ధర్మజాగరణ సమితి పద్మావతి పాల్గొన్నారు., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శమని, ఆయన చూపిన ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.నేటి యువత సనాతన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలని, తల్లిదండ్రులను గౌరవించడంలో రాముడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు..గ్రామ ఐక్యత ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో శాంతిని, ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందించారు.విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా "జై శ్రీరామ్" నామస్మరణతో మారుమోగింది. ఈ విగ్రహ ప్రతిష్ఠ అనంతరం విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలతో పాటు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రామకోటేశ్వరావు, చింతూరు మండలం, కూనవరం, వి. ఆర్ పురం మండలాల ప్రచారకర్తలు కర్రి శ్రీనివాస్ రావు, సవలం పద్మ, గ్రామ పూజారి సవలం గంగా రాజు, మాజీ ఉప సర్పంచ్ బాబురావు, కళ్యాణ్,భాస్కర రావు, కృష్ణ, కుర్సం శ్రీను, సరియం గోపాల్ రావు,లలిత, స్వప్న, చిట్టెమ్మ, భక్తులు తదితరు పాల్గొన్నారు.

## అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణం శ్రీ-సీఐ ఎన్ రమేష్

--హెల్మెట్ తప్పనిసరి..

--ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**కాకినాడ జిల్లా జూలై 09( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** అతి వేగం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని, వాహనదారులంతా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కాకినాడ ట్రాఫిక్ 1 సీఐ ఎన్ రమేష్ సూచించారు.జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలు,అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎం కిషోర్ కుమార్ సూచనల మేరకు గురువారం కాకినాడ మెయిన్ రోడ్డులో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులకు అతివేగం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.వేగం కంటే ప్రాణం ముఖ్యమని, మోటార్‌సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్లు, మైనర్లతో వాహనాలు నడిపించడం వంటి చర్యలు తీవ్రమైన ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు.జీబ్రా క్రాసింగ్ లేని ప్రాంతాల్లో రోడ్డు దాటేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యతను వివరించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కరాదని సూచించారు.రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు నగదు రహిత ఉచిత వైద్యం అందించే కేంద్ర ప్రభుత్వ పథకం అమల్లో ఉందని, ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఈ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అలాగే ఈవ్ టీజింగ్ నివారణ, మహిళల భద్రతపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 సీఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి: ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ జాన్సన్





**ఆమదాలవలస::: ప్రజాజ్యోతి** పట్టణంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ జాన్సన్ గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంటీన్ నిర్వహణను, వంటకాలను పరిశీలించారు. అనంతరం క్యాంటీన్‌కు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడారు. వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, రుచి ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆకలి తీర్చడమే కాకుండా, వారికి ఎంతో రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని తక్కువ ధరకే అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. క్యాంటీన్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా క్యాంటీన్ లోపల, వెలుపల పరిసరాలను ఎల్లప్పుడూ అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## బుక్ స్టాల్ ను వెంటనే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెల్ టాక్స్ వద్ద ధర్నా



**గుంతకల్లు జూలై 9 (ప్రజా జ్యోతి):** గుంతకల్లులో పుస్తకాల విక్రయాలుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు అక్రమంగా వసూలు చేస్తున్న బుక్ స్టాల్ ను వెంటనే సీజ్ చేయాలని గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెల్ టాక్స్ అధికారులకు మరియు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అయినా అధికారులు ఎలాంటి స్పందన లేకపోవడంతో కన్యకాపరమేశ్వరి దేవాలయం మెయిన్ రోడ్డు వద్ద రోడ్డుకు అడ్డంగా కూర్చొని రాస్తారోకో నిర్వహిం చగా అప్పుడు అధికారులు వెంటనే స్పందించి విఘ్నేశ్వర బుక్ స్టాల్ ను సీజ్ చేసి మిగతా బుక్ స్టాల్ లకు ఫైన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకీ, ప్రజా సంఘాల నాయకులు సాకే నాగరాజ్, జగిలి రమేష్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్ కాలేజీ వారు బుక్ స్టాల్స్ వారు ఐక్యమై స్కూలుకు కమిషన్లు ఇస్తూ విద్యార్థి తల్లిదండ్రులపై అక్రమంగా వేలకు వేలు బుక్కులకు వసూలు చేస్తున్నారు. వర్క్ బుక్ లకు ఏ ఒక్క బుక్ కూడా ఎమ్మార్పీ రేట్ లేకుండా అక్రమంగా అమ్ముతున్నారు. ఏ బస్టాలు జివిస్టి బిల్ ఇవ్వకుండా నార్మల్ బిల్లు ఇస్తూ మరోపక్క ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. స్కూల్స్ బుస్టా లు అధికారులు కుమ్మక్కై విద్యార్థుల తల్లిదండ్రులని జలిగిలాగా రక్తం తాగుతున్నారు. దీనిని ఎస్ఎఫ్ఐ గా పూర్తిగా ఖండిస్తూ పెద్ద ఎత్తున రోడ్డుకు అడ్డం కూర్చుని నిరసన తెలుపుగా కొన్ని బుక్ స్టాల్స్ ను సీజ్ చేసి కొన్నిటికి పైన వెయ్యడం జరిగింది. మరోసారి ఇలాంటి అత్యధికంగా వసూలు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చిన్న, సాయి, రాము నాయక్, తిమ్మప్ప, శివరాములు ,చిన్న రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# పైడిమెట్ట కమ్యూనిటీ హాల్ స్థలం ఆక్రమణ పై

ఎంఆర్ పిఎస్ నాయకులు ఆందోళన



**తాళ్లపూడి, జూలై 9,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలో మాదిగ సామాజిక భవనం నకు చెందిన సుమారు 10 సెంట్ల భూమి ఆక్రమణ కు గురైనదని, ఇటీవల ఈ స్థలాన్ని ఆనుకుని ఉన్న వ్యవసాయ భూమి కొనుగోలు చేసిన అగ్రకులానికి చెందిన పాస్టర్ మనోహర్, తన స్థలం నకు మూడు వైపులా నడవడానికి దారులు ఉన్నప్పటికీ మాదిగ సామాజిక భవనం స్థలం లోకి 20 అడుగుల వెడల్పు తో గేట్ పెట్టి తనకు దారి కావాలని మాదిగలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇంచార్జి బయ్యారపు రాజేశ్వరరావు మాదిగ తెలిపారు. మాదిగల స్థలం మాదిగల కే చెందాలని, ఆక్రమణ కు ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. అధికారులు తక్షణం ఈ విషయం పై దృష్టి సారించి మాదిగలకు చెందిన భూమి పై ఇతరులకు ఎటువంటి హక్కు లేదని స్పష్టం చేసి పైడిమెట్ట మాదిగలకు కలిగిన ఇబ్బందిని తొలగించాలని తెలిపారు. ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇంచార్జి బయ్యారపు రాజేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సిర్రా కృష్ణ జిల్లా అధ్యక్షులు గెడ్డం వినోద్,కొవ్వూరు ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి ముప్పిడి దానియోలు, తాళ్లపూడి మండల అధ్యక్షులు కొడమంచిలి బాబీ, జిల్లా నాయకులు వీరబాబు, దాసరి రవి కుమార్, పైడిమెట్ట గ్రామ పెద్దలు పసలపూడి ఆశీర్వాదం, గెడ్డం రాజు, జొన్నకూటి ప్రమోద్, కొప్పాక పోసిబాబు, కొప్పాక సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ సమస్య పై స్పందించిన : అర్బన్ సీఐ



**గోపవరం జులై 9 ప్రజా జ్యోతి న్యూస్....,** బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు కెనరా బ్యాంక్, ఎల్ఐసి ఆఫీస్ టింబర్ డిపో ప్రైవేట్ స్కూల్ ఉన్న ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యపై తక్షణమే స్పందించిన అర్బన్ సీఐ రామకృష్ణ... ఇచ్చట గోడౌన్లు, షాపులు ఉండటం వల్ల నిత్యం ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటోంది. కొందరు వాహనదారులు తమ వాహనాలను ఇష్టానుసారంగా రోడ్లపైనే నిలపడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ లేదా ఫైర్ ఇంజన్ వెళ్లడానికి కూడా వీల్లేని పరిస్థితి నెలకొనడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై ఆ ప్రాంతానికి చెందిన స్థానికులు షేక్ రియాజ్, మహమ్మద్ రఫీ, అఫ్రిద్, ఫయాజ్, సుహెబ్, నిషార్ తదితరులు బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణను స్వయంగా కలిసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీలో 1500 కండక్టర్లు

**హైదరాబాద్ :** నిరుద్యోగ యువతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 1,500 కండక్టర్ పోస్టుల భర్తీకి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నియామక ప్రక్రియను ఆర్టీసీ యాజమాన్యమే నేరుగా చేపట్టబోతుండగా... చాలా సంవత్సరాల తర్వాత తెలంగాణలో పర్మినెంట్ (శాశ్వత) ప్రాతిపదికన కండక్టర్ ఉద్యోగాలను భర్తీ చేస్తుండటం విశేషం. ఈ నోటిఫికేషన్‌లో అభ్యర్థులకు ఊరటనిచ్చే అత్యంత ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ ఉద్యోగాలకు ఎలాంటి రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించడం లేదు. కేవలం టెన్త్ క్లాస్ లో సాధించిన మార్కుల శాతాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు. ప్రభుత్వం నిర్దేశించిన రోస్టర్ విధానం, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం అభ్యర్థుల మెరిట్ లిస్ట్‌ను సిద్ధం చేసి నేరుగా ఎంపిక ప్రక్రియ చేపడతారు. ఎలాంటి పోటీ పరీక్షలు లేకుండానే ప్రభుత్వ ఉద్యోగం సాధించే సువర్ణావకాశం కావడంతో నిరుద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో పర్మినెంట్ బేసిస్‌పై కండక్టర్ పోస్టులను భర్తీ చేయడం ఇదే మొదటిసారి. గత కొన్నేళ్లుగా చాలా మంది ఉద్యోగులు రిటైర్ కావడంతో ఖాళీలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ లాంటి మహానగరాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఇప్పటివరకు తాత్కాలికంగా ఔట్‌సోర్సింగ్ సిబ్బందితోనే బస్సులను నడిపించారు. ఇప్పుడు నేరుగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి అనుమతి రావడంతో ఆర్టీసీ రూపురేఖలు మారనున్నాయి. అయితే, అఫీషియల్ నోటిఫికేషన్ విడుదలకు ముందు ఒక చిన్న సాంకేతిక సమస్య ఎదురైంది. గతంలో ఎస్ఎస్‌సీ బోర్డు మార్కుల విధానాన్ని అమలు చేయగా.. ఆ తర్వాత కొన్నేళ్ల పాటు జీపీఏ (ఉఖం) గ్రేడింగ్ విధానాన్ని తెచ్చింది. మళ్లీ ఇటీవల మార్కుల విధానాన్ని కొనసాగిస్తోంది. దీనివల్ల అప్లై చేసుకునే అభ్యర్థుల్లో కొందరికి మార్కులు, మరికొందరికి కేవలం గ్రేడింగ్ మాత్రమే సర్టిఫికేట్లలో ఉన్నాయి. దీంతో జీపీఏ గ్రేడింగ్‌ను మార్కుల శాతంలోకి ఎలా కన్వర్ట్ చేయాలి? ఇరు విధానాల అభ్యర్థులను సమానంగా ఎలా అంచనా వేయాలనే దానిపై స్పష్టత ఇవ్వాలని ఆర్టీసీ అధికారులు ఎస్ఎస్‌సీ బోర్డుకు లేఖ రాశారు. బోర్డు నుంచి ఈ మార్గదర్శకాలు అందిన వెంటనే కండక్టర్ ఉద్యోగాల అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది.

## ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను కోర్టుకు హాజరు కావలసిందిగా ఆదేశాలు

**సికింద్రాబాద్ :** కంటోన్మెంట్ బోర్డు కు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన టిపిటి బకాయిల విషయంపై హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను కోర్టుకు హాజరు కావలసిందిగా ఆదేశాలు జారీ అయినట్లు మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బోర్డుకు గత కొన్ని సంవత్సరాలుగా టి పి టి రూపంలో బకాయిలు పెండింగ్లో ఉన్న నేపథ్యంలో వెంటనే వాటిని విడుదల చేయాలని ఇటీవల రామకృష్ణ హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు రేపు విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్న సందీప్ సుల్తానియా కోర్టులో వివరణ ఇవ్వాలని ప్రతి గడువుకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. కంటోన్మెంట్ ప్రాంతంపై గత బి.అర్.ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మొసలి కన్నీరు కారుస్తూ కంటోన్మెంట్ పాలనను విస్మరించాయని, ఇప్పటికే కంటోన్మెంట్ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు కంటోన్మెంట్ అభివృద్ధి చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదనేది మరోసారి నిరూపితమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కంటోన్మెంట్ లో అభివృద్ధి జరిగిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం టి పి టి బకాయిలు విడుదల చేయాలని కేంద్రం నుండి రావాల్సిన సర్వీసు చార్జీల విషయంలో సైతం ఇప్పటికే పలుమార్లు ఢిల్లీలో డీజీ డీఈ అధికారులను కలిసినట్లు ఆయన చెప్పారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కంటోన్మెంట్ లో నిలిచిన నేపథ్యంలో వెంటనే బిఎల్వోలకు జీతాలు చెల్లించి ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా సాగేటట్లు చూడాలని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బోనాల ఉత్సవాల కోసం 25 కోట్ల రూపాయల బడ్జెట్

**సికింద్రాబాద్ :** ఆషాఢ బోనాల ఉత్సవాల కోసం 25 కోట్ల రూపాయల బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల టిపిసిసి ఉపాధ్యక్షురాలు కోట నీలిమ సంతోషం వ్యక్తం చేశారు. ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ప్రభుత్వం నూతనంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆమె కోరారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అమ్మవారి సేవ చేసుకునేందుకు గొప్ప అవకాశం లభించిందని ఆమె అన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమన్వయం చేసుకొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌లో కష్టపడిన కార్యకర్తలకు సముచిత గుర్తింపు లభిస్తుంది

ద్వారపూడి నాగిరెడ్డి

**సుభాష్‌నగర్ 290వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకంపై సీఎం రేవంత్ రెడ్డి, కొలన్ హనుమంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**కుత్బుల్లాపూర్ :** నియోజకవర్గంలోని సుభాష్‌నగర్ 290వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనను నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా సీనియర్ నాయకులకు ద్వారపూడి నాగిరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా, అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, బాధ్యతలు తప్పకుండా లభిస్తాయని అన్నారు.

# పెనమలూరు లో టీడీపీ జిల్లా అబ్జర్వర్ల సమావేశం

- ఎస్. ఐ.ఆర్ ,డోర్ టు డోర్ ప్రచారం ,మై టిడిపి యాప్ వినియోగం , పార్టీ బలోపేతం పై దిశానిర్దేశం
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు,పలు కార్పొరేషన్ల చైర్మన్లు - పార్టీ బలోపేతానికి నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి
- కూటమి చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రతీ గడపకు తెలియజేయాలి
- మై టిడిపి యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి
- ఎమ్మెల్యే బోడే ప్రసాద్ - ఎస్. ఐ.ఆర్ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతం చేయాలి
- అర్హులైన ప్రతీ ఓటరు వివరాలు సక్రమంగా నమోదు చేయాలి
- ప్రతీ కార్యకర్త తప్పనిసరిగా మై టిడిపి యాప్ ను వినియోగించాలి
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పెనమలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ , కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, కృష్ణాజిల్లా టీడీపీ అబ్జర్వర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమాఏశంలో పెనమలూరు నియోజకవర్గ అబ్జర్వర్, నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణా రావు , బిల్డింగ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘు రామరాజు ,కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ పెడన అబ్జర్వర్ ఆశా తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్. ఐ .ఆర్ )కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం, ఇంటింటికీ వెళ్లి పార్టీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేర వేసే డోర్ టు డోర్ ప్రచారం, పార్టీ కార్యకర్తలు నాయకులు మై టీడీపీ యాప్‌ను విస్తృతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవడం, అలాగే పార్టీ అనుబంధ సంఘాల ఏర్పాటు, బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ బలోపేతానికి ప్రతీ నాయకుడు కార్యకర్త సమన్వ యంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను డోర్ టు డోర్ ప్రచారం ద్వారా ప్రతీ ఇంటికి చేరవేసి ప్రజల్లో అవగాహన కల్పించా లన్నారు. ఎస్. ఐ.ఆర్ ను విజయవంతం చేయడంతో పాటు మై టిడిపి యాప్ ను విస్తృతం చేసి పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ ఎస్. ఐ.ఆర్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యంత బాధ్యతగా తీసుకుని క్షేత్ర స్థాయి లో విజయవంతం చేయాల న్నారు. ఇంటింటికీ వెళ్ళి సంక్షేమ పథకాలను ప్రజలకు వివ రించడంతో పాటు , అర్హులైన ప్రతీ ఓటరు పేరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. తప్పనిసరిగా పార్టీ కార్యకర్త మై టిడిపి యాప్ ను వినియో గించాలన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు, సంక్షేమ కార్య క్రమాలు ప్రజ ల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు సమన్వ యంతో పనిచే యాలని పిలుపునిచ్చారు.

# నిరుపేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా : ఎమ్మెల్యే పితాని

**ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని రోగాలకు వైద్య నిమిత్తం ఖర్చులకు కింద సాయం**

**కొమ్ముచిక్కాల లో 87 మందికి రూ.42,92 937 చెక్కులు పంపిణీ**

**ఆర్థిక చేయూతను కూటమి ప్రభుత్వంపై బాధిత కుటుంబ సభ్యుల ప్రశంసలు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణల మేలు మర్చిపోలేం**



**పోడూరు, (ప్రజా జ్యోతి), - జులై -09 :** నిరుపేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పించి అండగా నిలుస్తోందని మాజీ మంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో గురువారం 87 మందికి సుమారు 43 లక్షల రూపాయలు చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధి, ఆర్థిక భరోసాయే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారు అన్నారు. కోట్లాది రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధిగా ప్రమాద, అనారోగ్య బాధితుల అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుస్తున్నారన్నారు. పేదలకు చేయూతగా సీఎం ఆర్ఎఫ్ ద్వారా పేదలకు సాయం గా నగదు అంద జేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధి లోకి రాని పేదలు వైద్యం కోసం ఖర్చులు చేసి ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని ఉద్దేశంతో ఒకింత ఆర్థిక సాయం అందించాలనే సీఎం ఆర్ఎఫ్ అందజే స్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) అందించి మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మేలు మర్చిపోలేని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో టిడిపి పూర మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, కవిటం సొసైటీ అధ్యక్షుడు, ఆచంట ఏఎంసి ఎక్స్ అఫీషి యల్ నెంబర్ ఊడిగా శ్రీనివా సరావు, కవిటం టిడిపి గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్న స్వామి, కవిటం శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుడి మెట్ల నరేంద్ర రెడ్డి, నాయకులు దొంగ గౌరయ్య చింతపల్లి నాగ వెంకట శ్రీనివాస్, కూటమి నా యకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ 3 నెలలు పొడిగించాలి

**భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పై జరుగుతున్నా డాడీ కి నిరసనగా**

**ఆగష్టు 6 నుండి 15 వరకు రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమం**

**ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1 న చలో ఢిల్లీ కార్యక్రమం**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు**



**మదనపల్లి జూలై 09 ప్రజా జ్యోతి** ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సంకెళు వేస్తారా అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం స్థానిక మదనపల్లి సీపీఐ కార్యాలయంలో మురళి అధ్యక్షతన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామానాయుడుమాట్లాడుతు ప్రశ్న రావణ్‌ను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలపై జరిగిన తీవ్ర దాడిగా విమర్శించారు. ప్రభుత్వ విధానాలను, వైఫల్యాలను సోషల్ మీడియా ప్రచారం ద్వారా ప్రశ్నించే వారిపై రాజద్రోహం వంటి తీవ్రమైన కేసులు నమోదు చేసి అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. విమర్శలను రాజకీయంగా ఎదుర్కోవాల్సింది పోయి, పోలీసు వ్యవస్థను ఉపయోగించి భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల తరపున మాట్లాడే గొంతులను కేసులు, అరెస్టులతో అణచివేయాలని చేసే ప్రయత్నాలు చివరికి ప్రజాస్వామ్య వ్యవస్థనే బలహీనపరుస్తాయని హెచ్చరించారు. భిన్నాభిప్రాయాలను చర్చతో ఎదుర్కొనే బదులు నిర్బంధాలతో సమాధానం చెప్పడం అధికార అహంకారానికి నిదర్శనమని అన్నారు. రాజకీయ కక్షసాధింపుతో కొనసాగుతున్న వేధింపులను నిలిపివేయాలని రామానాయుడు డిమాండ్ చేశారు. ఈనెల 14 వ తారీఖుతో సర్ ప్రక్రియ ముగుస్తున్న తరుణంలో మరో మూడు నెలలు గడువు పెంచాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాపి తంగా ఇప్పటివరకు 48శాతం ఓట్లు రిజిస్ట్రేషన్ అవ్వలేదని, అందు వల్ల గడువు పెంచాలని కోరారు. సర్ ప్రక్రియ పై బి ఎల్ వో లు గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉండగా అలాంటి ప్రక్రియ ఎక్కడ జరగలేదన్నారు. జిల్లా కలెక్టర్లు స్పందించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టాలన్నారు. సర్ ప్రక్రియ పూర్తి అయ్యే నాటికి 20 కోట్ల ఓట్లు తొలగించే కార్యక్రమం జరుగుతుందని విమర్శించారు. చని పోయిన వారి వివరాలు దేశాల నుండి వచ్చిన వారి ఓట్లు తొలగిస్తే అభ్యంత్రం లేదు గాని సర్ పేరుతొ బీజేపీ కి వ్యతిరేకంగా ఉండే నిజమైన ఓటర్లను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఏద్దేవా చేశారు. ఓటు నమోదుకు గతంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు పాస్ పోర్ట్ ప్రామాణికంగా ఉండేవాని ఇప్పుడు అవేమి పనికి రావంటున్నారు. బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ సభ్యత్వం కార్డులు మాత్రమే ప్రామాణికమా అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం, ప్రజా స్వామిక హక్కులపైన, విపరీతంగా పెరిగిపోతున్న ధరల పైన, భారత కమ్యూనిష్టు పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుండి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమనికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. దేశంలో, రాష్ట్రం లో ఉన్న అన్ని సమస్య ల పైన పెద్ద ఎత్తున క్యాంపెయిన్ చేస్తున్నామని, దీనికి ప్రజలు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వం పైన సెప్టెంబర్ 1 వ తారీకు చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపు నిస్తూ రాంలీల మైదానంలో భవిష్యత్ యుద్ధం ప్రకటించ బోతునమ్మని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా సహయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్దన్ సాంబశివ, మనోహర్ రెడ్డి,టిఎల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వీరబల్లి మండల బిసి సంక్షేమ వసతి గృహం మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఏఐ ఎస్ పి

దశాబ్దాల కాలంగా విద్యార్థులకు ఆసరాగా ఉన్న వసతి గృహ మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. జూన్ 12 వ తేదీ తర్వాత చేరిన విద్యార్థులను వారి స్వగృహాలకు వెళ్ళమని చెప్పిన అధికారులు వీరబల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట బాధిత విద్యార్థులతో ధర్నా నిర్వహించిన విద్యార్థి సంఘ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లవ్ కుమార్





**వీరబల్లి జూలై 09 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం వీరబల్లి మండల పరిధిలో ఉండే బీసీ సంక్షేమ వసతి గృహాన్ని మూసివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ఏఐఎస్పి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లవ కుమార్ వసతి గృహ బాధిత విద్యార్థులతో కలిసి వీరబల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1987వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన ఈ వస తిగృహాన్ని అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు వేలమంది విద్యార్థిని విద్యార్థులకు ఆసరాగా నిలవడం జరిగింది. విద్యను అభ్యసించే దానికి అవకాశం కల్పించింది. విద్యార్థులు లేరనే సాకుతో వసతి గృహాన్ని మూసివేసే ఆలోచనలను ఈ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని వారు కోరారు. జూన్ 12 తర్వాత చేరిన విద్యార్థులను మీరు మీ ఇండ్లకు వెళ్ళండి అని వసతి గృహ సిబ్బంది చెప్పడం హేమమైన చర్య అని పేర్కొన్నారు. ఉన్నఫలంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవడం వల్ల విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారు అవుతుం దన్నారు.గతంలో వీరబల్లి మండలంలో సోషల్ వెల్ఫేర్ వసతి గృహం, మట్లి బీసీ సంక్షేమ వసతిగృహం ఉన్నాయి, వాటిని కూడా మూసి వేయడం జరిగింది. ఆ కోవలోనే ఇప్పుడు ప్రస్తుతం ఉన్న వసతి గృహాన్ని కూడా చేర్చాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆసరాగా ఉన్న ఈ ఒక్క దాన్ని కూడా లేకుండా చేయాలని ఆలోచన మానుకోవాలన్నారు. నూతన అడ్మిషన్లకు అవకాశం కల్పించి కొత్త అప్లికేషన్లు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా మేము డిమాండ్ చేస్తున్నాము. వీరబల్లి ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహాన్ని మూసివేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ (ఏఐఎస్పి) తీవ్రంగా ఖండిస్తోంది. పేద, గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆశాకిరణంగా నిలిచిన ఈ వసతి గృహాన్ని మూసివేయడం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యక్ష దాడి చేయడమే అన్నారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం, ఉన్న వసతి గృహాలనే మూసివేయడం అత్యంత బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని, వసతి గృహాన్ని యథావిధిగా కొనసాగించడంతో పాటు అవసరమైన వసతులను కల్పించాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే, విద్యార్థులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి ఏఐఎస్పి వెనుకాడదని స్పష్టం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిట్లూరు వెంకటరమణ వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ వ్యతిరేకి, మావోయిస్టు భావజాల ప్రచారకుడు ప్రశ్నా రావణ్‌కు వైసిపి మద్దతా ?






**దేశద్రోహ చర్యలను ప్రోత్సహిస్తున్న మాజీ మంత్రులపై కేసులు పెట్టాలి: జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పేడాడ రామ్మోహన్ రావు**

**ఆమదాలవలస:: ప్రజా జ్యోతి** కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరామునిపై, మన పవిత్ర గ్రంథాలపై, సనాతన ధర్మంపై అత్యంత దారుణమైన, అనుచితమైన వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా... సమాజంలో అశాంతిని రేకెత్తించేలా, దేశ సార్వభౌమాధికారానికి విఘాతం కలిగించేలా మావోయిస్టు భావజాలాన్ని ప్రచారం చేస్తున్న ప్రశ్నా రావణ్‌పై ఇప్పటికే పోలీసులు తీవ్రమైన అభియోగాలతో కేసులు నమోదు చేశారు. చట్టం తన పని తాను చేసుకుంటూ ముందుకు వెళ్తోంది. ఇలాంటి దేశ వ్యతిరేక, మత విద్వేష పూరిత విచారణా దశలో ఉన్న తీవ్రమైన కేసులలో నిందితుడిగా ఉన్న వ్యక్తికి, వైసిపి నాయకులు బహిరంగంగా మద్దతు ఇవ్వడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్యగా మేము భావిస్తున్నాం. ఒకవేళ చట్టాన్ని అమలు చేస్తున్న వ్యవస్థలను తప్పుబడుతూ, తీవ్రవాద భావజాలాన్ని ప్రోత్సహిస్తూ, హిందూ సమాజాన్ని అవమానించిన వ్యక్తిని సమర్థిస్తే... అది సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తుంది? ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారు, రాష్ట్రానికి మాజీ మంత్రులుగా ఉన్నవారు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ దానికి భిన్నంగా, వైసిపి నాయకులు సమాజంలో మత విద్వేషాలను, ఉగ్ర-మావోయిస్టు భావజాలాలను రెచ్చగొట్టేలా మాట్లాడిన వ్యక్తి వెనుక నిలబడటం సిగ్గుచేటు. అందుకే ఈ రోజు ప్రశ్నా రావణ్‌కు బహిరంగంగా మద్దతు తెలిపిన వైసిపి నాయకులు, మాజీ మంత్రులు పేర్ని నాని, అంబటి రాంబాబు, కొడాలి నాని చేసిన వ్యాఖ్యలపై కూడా పోలీసులు చట్టపరంగా పూర్తి స్థాయి పరిశీలన జరపాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ దేశంలో చట్టం అందరికీ సమానంగా వర్తించాలి. ఎవరూ కూడా చట్టానికి అతీతులు కారు, కాలేరు. ఈ రోజు నేను నా నియోజకవర్గ జనసేన నాయకులు వీర మహిళలతో కలిసి స్థానిక ఆముదాలవలస పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేయడం జరిగింది. మా ఫిర్యాదును నిష్పాక్షికంగా విచారించి, చట్టం ప్రకారం అవసరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరుతున్నాను. ఇది ఏదో రాజకీయ కక్షతో చేసిన ఫిర్యాదు ఎంతమాత్రం కాదు. ఒక బాధ్యతారహితమైన, దేశ భద్రతకు ముప్పు కలిగించే వైఖరిని ప్రశ్నిస్తూ... సనాతన ధర్మాన్ని, దేశ సమగ్రతను, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే ఉద్దేశంతో మాత్రమే మేము ఈ ఫిర్యాదు చేస్తున్నాం. చివరిగా నేను ఒక్కటే చెబుతున్నాను... ఈ దేశం కంటే ఎవరూ గొప్పవారు కాదు. రాజ్యాంగం కంటే ఎవరూ పైచేయి కాదు. చట్టం ముందు అందరూ సమానమే. అందుకే ఈ వ్యవహారంలో కూడా చట్టం తన పని తాను నిష్పాక్షికంగా చేస్తుందనే నమ్మకం మాకు పూర్తి స్థాయిలో ఉంది." ఈ కార్యక్రమంలో పేడాడ రామ్మోహన్ రావు, పాటు ఆముదాలవలస నియోజకవర్గ జనసేనమండల అధ్యక్షులు పైడి మురళి మోహన్, జనసేన నాయకులు బగాది తేజేశ్వరరావు, మజ్జి రాంబాబు, కాకితాపల్లి రాంబాబు, సిర్లాపు గణేష్,తోట సునీత, పంచిరెడ్డి శ్రీనివాసరావు,మజ్జి దిలీప్,పైడి ధనుంజయ్, గంగ్రెడ్డి వాసు నాయుడు, తోట అప్పలరాజు, తురుమళ్ళ రమణ, పైడి మల్లేష్, సంకు శరత్,ఊటపల్లి అప్పారావు, బెండి నారాయణరావు, మురాల మిన్నరావు మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో నూతన ఐరన్ షెడ్డు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్నగర్ :** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో నూతనంగా నిర్మించిన ఐరన్ షెడ్డు జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి, సమక్షంలో ప్రారంభించారు. ఈ ఐరన్ షెడ్ నిర్మాణానికి గతంలో విధులు నిర్వహించిన జిల్లా కలెక్టర్ చౌరవతో డీఎంఎఫ్టీ (ఆఓఈఖ) నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులతో ఈ నిర్మాణం పూర్తయి నేడు ప్రజలకు, పోలీసు శాఖకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి మరియు సమర్థవంతమైన పరిపాలనలో అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. జిల్లా యంత్రాంగంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం, సహకారం ఉండటం వల్ల పరిపాలన మరింత సమర్థవం తంగా సాగుతుందని పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రజా భద్రత కోసం నిరంతరం సేవలందిస్తోందని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీజానకి, మాట్లాడుతూ, పోలీసు శాఖ అవసరాలను గుర్తించి డీఎంఎఫ్టీ నిధుల ద్వారా మంజూరు చేసి ఐరన్ షెడ్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, యూనిట్ల నుండి సిబ్బంది తరచూ



అధికారిక విధుల నిమిత్తం వస్తుంటారని, వారు వేచి ఉండే సమయంలో ఎండ, వర్షం వంటి ఇబ్బందులు లేకుండా ఈ ఐరన్ షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే పోలీసు పరేడ్లు, సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర అధికారిక కార్యక్రమాల నిర్వహణకు కూడా ఈ షెడ్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఆర్ఐలు కృష్ణయ్య, నాగేష్, అశోక్ కుమార్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మతం మారడంఇష్టం లేక ఆత్మహత్య

**హైదరాబాద్ :** ఆర్థిక వివాదాలు, మతం మారాలంటూ పొరుగువారి నుంచి ఎదురైన తీవ్ర ఒత్తిడి కారణంగా ఓ దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వరంగల్ జిల్లాకు చెందిన ఈ జంట, తమ ఇద్దరు చిన్నారులను అనాథలను చేస్తూ జూలై 2న ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ప్రాణాలు వదిలారు. క్రైస్తవ మతంలోకి మారాలని పొరుగువారు తమ తల్లిదండ్రులను బలవంతం చేశారని, ఆ వేధింపులే వారి ఆత్మహత్యకు దారితీశాయని వారి 14 ఏళ్ల కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టిస్తోంది.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేటకు చెందిన రవికుమార్, శిరీష దంపతులు జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలసు వచ్చి, హయత్‌నగర్ పరిధిలోని కుంట్లూరులో నివాసం ఉంటున్నారు. బియ్యం వ్యాపారం చేసే రవికుమార్‌కు పొరుగున ఉండే వెంకట్, ప్రమీలతో పరిచయం ఏర్పడింది. రెడీమిక్స్ కాంక్రీట్ వ్యాపారంలో పెట్టుబడి పెడితే నెలకు రూ.20,000 ఆదాయం వస్తుందని వారు నమ్మించారు. వారి మాటలు నమ్మిన రవికుమార్, తన భార్య బంగారు నగలను తాకట్టు పెట్టి సుమారు రూ.20 లక్షల వరకు వారికి అందజేశారు.అయితే, నిందితులు కేవలం రెండు మూడు నెలలు మాత్రమే నగదు చెల్లించి, ఆ తర్వాత నిలిపివేశారు. దీంతో అప్పులకు వడ్డీలు పెరిగిపోవడం, పెట్టిన పెట్టుబడి తిరిగి రాకపోవడంతో రవికుమార్ దంపతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఇదే సమయంలో మతం మార్చుకోవాలంటూ వెంకట్, ప్రమీల తమపై ఒత్తిడి తెచ్చారని, చర్చికి రావాలని నిరంతరం వేధించేవారని వారి కుమారుడు సుశాంత్ పోలీసులకు తెలిపాడు. ఈ వేధింపులు భరించలేక వారు ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవడానికి కూడా సిద్ధపడ్డారు.జూలై 2న ఆత్మహత్యకు పాల్పడకముందు రవికుమార్ దంపతులు వెంకట్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు కాల్ డేటా రికార్డులు ద్వారా స్పష్టమవుతోంది. ఘటనానంతరం పరారైన వెంకట్, ప్రమీలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, వారు తమపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చారు. తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన సికింద్రాబాద్ రైల్వే పోలీసులు, తదుపరి విచారణలో భాగంగా దానిని ఆత్మహత్యకు ప్రేరేపణ (సెక్షన్ 108) కింద మార్చి దర్యాప్తు చేపట్టారు. మత మార్పిడి ఆరోపణలపై ఇంకా పూర్తి స్పష్టత రాలేదని, అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వెల్లడించారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను వరంగల్‌లోని బంధువుల వద్దకు చేర్చారు.

## కాక రేపుతున్న కడియం, కొండా వివాదం



**వరంగల్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జిల్లా స్థాయి నాయకుల మధ్య సమన్వయం లోపం పెను దుమారం రేపుతూనే ఉంది. ఇప్పటికే ఇలాంటి పంచాయితీలు భరించలేని నాయకులు తమ దారి తాము చూసుకున్నారు. మరికొందరు సైలెంట్ అయిపోయారు. ఇప్పుడు తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కడియం శ్రీహరి, మంత్రి కొండ సురేఖ మధ్య వివాదం తలెత్తింది. తన శాఖలో విషయాలపై తన శాఖ కమిషనర్‌తో కడియం శ్రీహరి ఎలా సమీక్ష జరుపుతారని కొండా సురేఖ నిలదీస్తున్నారు. కచ్చితంగా ఇది ఆయన అహంకారనికి నిదర్శనమని అంటున్నారు. అయితే ఇది అవగాహన లోపం కారణంగానే జరిగిందని కడియం శ్రీహరి అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఈ వివాదాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సురేఖ, తాజాగా పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు.

**మహేష్ గౌడ్‌ను కలిసి మంత్రి సురేఖ**

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలపై ఆగ్రహంతో ఉన్న మంత్రి కొండా సురేఖ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కడియం శ్రీహరితో సమస్యగా ఉందని, తనకు ఇబ్బంది పెట్టేలా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన శాఖలో జోక్యం చేసుకొని అధికారులతో ఎలా సమీక్ష నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని వ్యక్తి ప్రోటోకాల్ పాటించుకుండా వ్యవహరించడం ఏంటని నిలదీశారు. క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ఈ విషయంపై ముఖ్యమంత్రికి,, రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌కు లేఖ రాసినట్టు పేర్కొన్నారు.ఫిర్యాదు చేసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి కొండా సురేఖ... కడియం శ్రీహరిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన వ్యక్తి వారిని మోసం చేసి కాంగ్రెస్‌లో చేరారని అన్నారు. మొదటి నుంచి కూడా కడియం రాజకీయం ఇలానే ఉంటుందని ఆరోపించారు. తెలుగుదేశంలో ఆయనకు మిత్రులుగా ఉన్న వారి సహకారం కూడా ఉందని అందుకే ఇష్టం వచ్చినట్టు రెచ్చిపోతున్నారని తీవ్రమైన విమర్శలు చేశారు. గతంలో కీలక పదవుల్లో అధికార దర్పం వెలగబెట్టిన శ్రీహరి ఇప్పుడు సాధారణమైన ఎమ్మెల్యేగా ఉండలేకపోతున్నారని ఆరోపించారు.

**త్వరలోనే అన్నీ సర్దుకుంటాయి: మహేష్ గౌడ్**

రగులుతున్న రాజకీయం త్వరలోనే సమసిపోతుందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జరుగుతున్న పరిణామాలపై నేతలతో మాట్లాడుతున్నట్టు వెల్లడించారు. త్వరలోనే అన్ని పరిష్కారం అవుతాయని అన్నారు. కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల ఇలాంటివి సర్వసాధారణంగా జరుగుతుంటాయని, అందర్నీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగేలా ఎవరు వ్యవహరించినా సహించేది లేదన్నారు.

## నా లవర్ ను పెళ్లి చేసుకోవద్దంటూ పోస్టర్లు

**కరీంనగర్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి గ్రామంలో వెలసిన కొన్ని పోస్టర్లు స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించాయి. ఒక యువతి, యువకుడి మధ్య గల ప్రేమ వ్యవహారానికి సంబంధించిన ఈ పోస్టర్లు వివాదాస్పదం కావడంతో, బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.గ్రామానికి చెందిన ఓ యువతితో తాను గత ఏడేళ్లుగా ప్రేమలో ఉన్నానని సదరు యువకుడు ఆ పోస్టర్లు ద్వారా పేర్కొన్నాడు. తమ ప్రేమ విషయం తెలిసినప్పటికీ, ఆమె తల్లిదండ్రులు బలవంతంగా వేరొకరితో వివాహం నిశ్చయించారని ఆరోపించాడు. అంతేకాకుండా, తమ ప్రేమ వ్యవహారం గురించి కాబోయే వరుడికి చెప్పినప్పటికీ, అతడు 16 తులాల బంగారం తీసుకుని ఈ పెళ్లికి అంగీకరించాడని ఆ యువకుడు ఆరోపణలు గుప్పించాడు. యువకుడు, యువతితో పాటు కాబోయే వరుడి ఫోటోలతో కూడిన ఈ పోస్టర్లను గ్రామ కూడళ్లు, గోడలపై అంటించడంతో అవి గ్రామస్థుల దృష్టిని ఆకర్షించాయి. ఈ విషయం తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పోస్టర్లలో పేర్కొన్న ఆరోపణల వాస్తవికతపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని, పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

**హైదరాబాద్ :** మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉచితంగా కుట్టుమిషన్లు అందించడం విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత అన్నారు హైదరాబాద్ మణికొండ వాసవి గోల్డ్ అండ్ డైమండ్ అధినేత రాజు తన జన్మదినం సందర్భంగా వందమంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు ,విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేశారు. పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న వైశ్య బిజినెస్ నెట్వర్క్ ద్వారా దాతల సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె ఆకాంక్షించారు.

## పెళ్లి తర్వాత తిరుపతికి.. నిధి అగర్వాల్ కామెంట్స్



ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. గత కొన్నాళ్లలో చూసుకుంటే రష్మిక, సమంత తదితరుల వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఓ పక్క సినిమాలు చేసుకుంటూ మరోవైపు ఫ్యామిలీ లైఫ్ కూడా ఎంజాయ్ చేస్తున్నారు. ఇప్పుడీ లిస్టులో టాలీవుడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ కూడా చేరేలా కనిపిస్తోంది. తాజాగా తన పెళ్లి గురించి హింట్ ఇచ్చేలా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఓ మొబైల్ స్టోర్ ఓపెనింగ్ కోసం తాజాగా తిరుపతిలో సందడి చేసిన నిధి అగర్వాల్.. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ‘పెళ్లి తర్వాత తిరుపతికి వస్తాను. ప్రస్తుతానికి వివాహం గురించి ప్లాన్స్ ఏం లేవు. ఇంకా పెళ్లి కొడుకు దొరకలేదు. ప్రస్తుతం హిందీ, తెలుగులో తలో రెండు సినిమాలు చేస్తున్నాను’ అని చెప్పుకొచ్చింది. నిధి అగర్వాల్ కెరీర్ విషయానికొస్తే.. హిందీలో తొలుత హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో అయితే సవ్యసాచి, మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్, రాజాసాబ్, హరిహర వీరమల్లు తదితర మూవీస్ చేసింది. కానీ వీటిలో ‘ఇస్మార్ట్ శంకర్’ తప్పితే ఈమెకు మరో సక్సెస్ అనేది లేకుండా పోయింది. గతేడాది రిలీజైన హరిహర వీరమల్లు, ఈ ఏడాది ప్రారంభంలో వచ్చిన రాజాసాబ్ చిత్రాలపై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది కానీ అవి డిజాస్టర్స్ అయ్యాయి. చూస్తుంటే త్వరలో పెళ్లి వార్త ఏమైనా చెబుతుందేమో?

## అవినీతిపరులకు సింహస్వప్నం

అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ నటిస్తున్న ‘చీదీఖ 111’(వర్కింగ్ టైటిల్)లో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నట్టు వార్తలు కూడా వచ్చాయి. తన లేటెస్ట్ ఇంటర్వ్యూలో ఆ పాత్ర గురించి కాజల్ మాట్లాడారు. బాలకృష్ణ ‘నేలకొండ భగవంత్ కేసరి’ సినిమాలో ఫన్నీగా కనిపించిన తాను, ‘చీదీఖ 111’లో మాత్రం సీరియస్ పాత్ర పోషిస్తున్నట్టు ఆ ఇంటర్వ్యూలో కాజల్ పేర్కొన్నారు. చీవఒం ఫిల్మ్‌వర్గాల సమాచారం ప్రకారం ఇందులో ఆమె నిజాయతీ గల ప్రభుత్వ అధికారిగా కనిపిస్తుందట. అవినీతిపరుల గుండెల్లో వణుకు పుట్టించేలా ఆ పాత్ర సాగుతుందని ఇన్‌సైడ్ టాక్. ఇందులో బాలకృష్ణ, కాజల్ కాంబినేషన్ సీన్స్ భావోద్వేగపూరితంగా ఉంటాయట. కాజల్ కెరీర్‌లో ఇప్పటివరకూ కనిపించని భిన్నమైన పాత్ర ఇదని తెలుస్తున్నది. నిజానికి ఈ పాత్రకు ముందు నయనతారను అనుకున్నారు. కానీ కొన్ని కారణాలవల్ల ఆమె స్థానంలో కాజల్ వచ్చి చేరింది. మలినేని గోపీచంద్ దర్శకత్వంలో వెంకటసతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.





## ‘వదలా’ సినిమా మిమ్మల్ని వదలదు

ప్రముఖ నటుడు జగపతిబాబు లీడ్ రోల్ పోషిస్తున్న సస్పెన్స్ ఫ్యామిలీ థ్రిల్లర్ ‘వదలా’. లయ, హృతికా శ్రీనివాస్ కీలక పాత్రధారులు. ఆకెళ్ల .వి కృష్ణ దర్శకుడు. కిశోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ్ నిర్మాతలు. ఈ నెల 17న సినిమా విడుదల కానున్నది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరిగింది. ‘చాలా రోజుల తర్వాత నేను సోలోగా చేసిన సినిమా ఇది. ఈ థ్రిల్లర్ సినిమాలో నాకు ఇద్దరు హీరోయిన్లు కూడా ఉన్నారు. ‘వదలా’ అనేది క్యాచీ టైటిల్. ఈ సినిమా కథపై నాకు అపారమైన నమ్మకం. టైటిట్‌కి తగ్గట్టే ఈ సినిమా మిమ్మల్ని వదలదు.వీశీజఱవం ఇది మంచి ఫ్యామిలీ థ్రిల్లర్. అలాగే మంచి డ్రామా కూడా ఉంది. తప్పకుండా సినిమా అందర్నీ అలరిస్తుంది’ అని జగపతిబాబు నమ్మకం వెలిబుచ్చారు. జగపతిబాబుతో మళ్లీ నటించడం పట్ల నటి లయ ఆనందం వ్యక్తం చేశారు. తమ సంస్థలో ఎన్నో చిత్రాలు నిర్మించామని, తొలిసారి థ్రిల్లర్ చేశామని, ఆదరిస్తారని నమ్మకంతో ఉన్నామని నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ అన్నారు. ఈ సినిమాకు కర్త, కర్మ, క్రియ మొత్తం జగపతిబాబేనని, ప్రాణం పెట్టి ఈ సినిమా చేశారని, కథ, కథనం, విషయాల్లోనే కాక, సాంకేతికంగా కూడా సినిమా అందర్నీ ఆకట్టుకుంటుందని దర్శకుడు ఆకెళ్ల వి.కృష్ణ నమ్మకంగా చెప్పారు. ఇంకా హృతికా శ్రీనివాస్ కూడా మాట్లాడారు.



## డిసెంబర్‌తో బన్నీ పార్ట్ పూర్తి?

ప్రస్తుతం అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ‘రాకా’ షూట్‌లో బిజీగా ఉన్నారు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రం హైదరాబాద్ కేంద్రంగా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఇందులో విభిన్న కోణాలతో కూడిన పాత్రను బన్నీ పోషిస్తున్నారు. సైన్స్‌ఫిక్షన్ నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో దీపిక పదుకోన్ కథానాయిక. మృణాల్‌ఠాకూర్, జాన్వీ కపూర్ ప్రత్యేక పాత్రలు పోషిస్తున్నట్టు సమాచారం. ఇటీవలే విడుదలైన తోడేలు చేతులతో కూడిన బన్నీ ఫస్ట్‌లుక్ ఫిల్మ్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ కథతో తోడేలుకు ఉన్న సంబంధం అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశమైంది. ఇదిలావుంటే.. ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్‌లో ఈ సినిమాలోని అల్లు అర్జున్ పార్ట్ మొత్తం అట్లీ పూర్తి చేయనున్నారు. సన్ పిక్చర్స్ 800కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ‘రాకా’ చిత్రం 2027 డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. జనవరి నుంచి లోకేష్ కనకరాజ్ సినిమా సెట్‌లోకి బన్నీ ఎంట్రీ ఇస్తారని ఇన్‌సైడ్ టాక్.

## రష్మిక అరుదైన ఫీట్

‘మైసా’ సినిమా కోసం తీవ్రంగా శ్రమిస్తున్నది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో ధైర్యసాహసాలు మూర్తీభవించిన గిరిజన మహిళగా ఆమె కనిపించనున్న విషయం తెలిసిందే. మహిళా ప్రధాన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పోరాట ఘట్టాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని చెబుతున్నారు. ఈ సినిమా కోసం బ్యాంకాక్‌లో మార్షల్ ఆర్ట్స్‌లో ట్రెయినింగ్ తీసుకుంది రష్మిక మందన్న. డూప్‌లేకుండా స్వయంగా పోరాట ఘట్టాల్లో పాల్గొన్నది. తాజాగా ఆమె భారతీయ సినిమాలో ఇప్పటివరకూ ఎవరూ చేయని ఓ అరుదైన ఫీట్‌ని సొంతం చేసుకుంది. ‘మైసా’ కోసం రెండు రోజుల్లో దాదాపు 20 గంటల పాటు అత్యంత క్లిష్టమైన అండర్ వాటర్ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు. వీటిలో డూప్ లేకుండా రష్మిక స్వయంగా పాల్గొన్నది. లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో కథానాయిక సొంతంగా చేసిన తొలి అండర్ వాటర్ ఫైట్ సీక్వెన్ ఇదే కావడం విశేషం. సన్నివేశాల్లో సహజత్వం కోసం రష్మిక స్వయంగా అండర్ వాటర్ ఫైట్ సీక్వెన్స్ చేసిందని, సినిమా పట్ల ఆమె అంకితభావానికి ఇదొక నిదర్శనమని మేకర్స్ పేర్కొన్నారు. త్వరలో ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాహుల్ రవీంద్రన్, ఈశ్వరీరావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, నిర్మాణం: అన్‌ఫార్ములా ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: రవీంద్ర పుల్లె.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,